RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD | సంపుటి : 11 సంచిక : 15 గురువారం 21 - 08 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ/-

## హైదరాబాద్ అభివృద్ధిని అడ్డుకునే

# వారికి ప్రజలే అడ్డుకట్ట వేయాలి

- గచ్చిబౌలి రిజిస్ట్రార్ ఆఫీసులకు సీఎం రేవంత్‌రెడ్డి శంకుస్థాపన
- భాగ్యనగరాన్ని విశ్వనగరాన్ని అభివృద్ధి చేసుకోవాలని పిలుపు
- 1994 నుంచి 2014 వరకు హైదరాబాద్‌ను అప్పటి సీఎంలు అభివృద్ధి చేశారని కితాబు
- హైదరాబాద్ అభివృద్ధిలో చంద్రబాబు, వైఎస్ పాత్ర ఉంది!
- హైటెక్ సిటీని కట్టినప్పుడు అవహేళన చేశారని వ్యాఖ్య
- హైదరాబాద్ నగరం సింగపూర్, టోక్యోతో పోటీ పడుతోందన్నారు సీఎం రేవంత్ రెడ్డి
- ఫ్యూచర్ సిటీ నిర్మాణం, మూసీ ప్రక్షాళన కొంతమందికి ఇష్టం లేదని, తెలంగాణ సమగ్ర అభివృద్ధికి 2047 ప్రణాళికను సిద్ధం చేస్తున్నామని తెలిపారు



రాజీవ్ గాంధీ వల్లే ఐటీ రంగంలో చాలా మంది రాణిస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ అభివృద్ధిలో ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రులుగా వ్యవహరించిన నారా చంద్రబాబు నాయుడు, వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాత్ర ఉందని అన్నారు. 1994 నుంచి 2014 వరకు హైదరాబాద్‌ను అప్పటి ముఖ్యమంత్రులు అభివృద్ధి చేసినట్లు ఆయన వెల్లడించారు. గచ్చిబౌలిలో డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్, సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులకు సీఎం శంకుస్థాపన చేశారు. కార్యక్రమానికి - మిగతా 2 లో

## 'ప్రధానమంత్రి, సీఎంలు, మంత్రుల తొలగింపు బిల్లు' పై ప్రతిపక్షాల ఫైర్

- రాజ్యాంగ విరుద్ధమంటూ మండిపడ్డ ప్రియాంకా గాంధీ
- నియంతృత్వ పోకడలకు దారితీసేలా ఉందని నేతల విమర్శ
- రాజకీయ ప్రత్యర్థుల నుంచి అధికారం లాక్కునే ఆయుధం
- ఓ రాష్ట్ర ముఖ్యమంత్రిపై తప్పుడు కేసుతో 30 రోజులకు పైగా జైలులో పెట్టి బీజేపీ అధికారాన్ని లాక్కుంటుందని ప్రియాంక ఆరోపించారు
- బిల్లు అప్రజాస్వామికమని, దురదృష్టకరమని ప్రియాంకా గాంధీ అన్నారు




# ఆవిష్కరణలకు వనరులు అడ్డంకి కాదు

- వినూత్నమైన ఆలోచనలే ముఖ్యం: మంత్రి నారా లోకేశ్
- మంగళగిరిలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ప్రారంభం
- ఏపీని ఇన్నోవేషన్ వ్యాలీ ఆఫ్ ఇండియాగా తీర్చిదిద్దుతామన్న లోకేష్
- ప్రతి ఇంటికి ఒక పారిశ్రామికవేత్త ఉండాలన్నదే లక్ష్యమని స్పష్టీకరణ
- ఆవిష్కర్తలకు అన్ని విధాలా అండగా ఉంటామని హామీ

రతన్ టాటా ఆదర్శాలకు ఈ హబ్ అంకితమని వెల్లడి యువతకు మార్గనిర్దేశం చేయనున్న టాటా, అమర్ రాజా వంటి దిగ్గజాలు



ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే సరికొత్త ఆవిష్కరణలకు చిరునామాగా, 'ఇన్నోవేషన్ వ్యాలీ ఆఫ్ ఇండియా'గా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. యువత తమ వినూత్న ఆలోచనలకు పదును పెడితే, వారికి అండగా నిలిచేందుకు ప్రభుత్వం, పారిశ్రామిక దిగ్గజాలు సిద్ధంగా ఉన్నాయని ఆయన భరోసా ఇచ్చారు. ఆవిష్కరణలకు వనరులు - మిగతా 2 లో

## రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌కు

# అదిరిపోయే ఆరంభం

- గిన్నిస్ బుక్‌లోకెక్కిన ఆంధ్రప్రదేశ్
- రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ప్రారంభం రోజే ఏపీకి గిన్నిస్ వరల్డ్ రికార్డు
- కేవలం 24 గంటల్లో 1,67,321 స్టార్టప్‌ల రిజిస్ట్రేషన్‌తో సరికొత్త చరిత్ర
- సీఎం చంద్రబాబు, టాటా సన్స్ చైర్మన్ చంద్రశేఖరన్ చేతుల మీదుగా హబ్ ప్రారంభం
- అమరావతితో పాటు మరో నాలుగు నగరాల్లో ఇన్నోవేషన్ కేంద్రాల ఏర్పాటు
- ప్రతి కుటుంబం నుంచి ఒక పారిశ్రామికవేత్తను తయారు చేయడమే లక్ష్యమన్న సీఎం
- ఆవిష్కరణల కేంద్రంగా ఏపీని తీర్చిదిద్దుతామని చంద్రబాబు స్పష్టం



ఆంధ్రప్రదేశ్ ఆవిష్కరణల రంగంలో సరికొత్త చరిత్ర సృష్టించింది. రాష్ట్రంలో యువ పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు ఏర్పాటు చేసిన 'రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్' (ఆర్టీఐహెచ్) ప్రారంభోత్సవం రోజే అరుదైన ప్రపంచ రికార్డును సొంతం చేసుకుంది. కేవలం 24 గంటల వ్యవధిలో రాష్ట్రవ్యాప్తంగా ఏకంగా 1,67,321 ఇన్నోవేషన్, బిజినెస్ స్టార్టప్‌లు రిజిస్టర్ కావడం ద్వారా ఈ అసాధారణ ఘనత సాధ్యమైంది. ఈ రికార్డును గుర్తిస్తూ గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ సంస్థ ప్రతినిధులు ముఖ్యమంత్రి చంద్రబాబుకు అధికారిక ధృవపత్రాన్ని అందజేశారు. - మిగతా 2 లో

## 2 లక్షల టన్నుల ఎరువులు తీసుకువచ్చేవారికి మద్దతు

- ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఎవరికి మద్దతిస్తామంటే.. స్పష్టం చేసిన కేటీఆర్
- తెలంగాణలో రెండు నెలలుగా దయనీయ పరిస్థితి ఉందని ఆందోళన
- పదేళ్ల కేసీఆర్ పాలనలో ఎప్పుడూ ఇలాంటి పరిస్థితి రాలేదన్న కేటీఆర్
- బీఆర్ఎస్ నేతలపై కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు
- కాంగ్రెస్ నేతలు బ్లాక్ మార్కెట్‌లో యూరియా విక్రయిస్తున్నారని ఆరోపించారు



ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో తాము ఎవరికి మద్దతు ఇస్తామో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రానికి సెప్టెంబర్ 9 లోపు ఎవరు 2 లక్షల టన్నుల ఎరువులు తీసుకువస్తారో ఆ పార్టీ ఉపరాష్ట్రపతి అభ్యర్థికి బీఆర్ఎస్ మద్దతు ఇస్తుందని ఆయన తేల్చి చెప్పారు.ఆయన మీడియాతో మాట్లాడుతూ, తెలంగాణలో రెండు నెలలుగా దయనీయమైన పరిస్థితి నెలకొందని - మిగతా 2 లో

## 17వ రోజుకు చేరుకున్న సినీ కార్మికుల సమ్మె

- సీఎం రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం
- రంగంలోకి దిగిన తెలంగాణ ప్రభుత్వం
- సినిమా హబ్ లక్ష్యానికి దెబ్బ అని సర్కార్ ఆందోళన
- ఫెడరేషన్ నేతలతో మాట్లాడనున్న డీజీపీ
- ప్రభుత్వ జోక్యంతో కీలక పరిణామాలు చోటుచేసుకోనున్నాయి
- హైదరాబాద్‌ను దేశంలోనే ప్రధాన సినిమా హబ్‌గా మార్చాలన్న ప్రభుత్వ లక్ష్యానికి ఈ సమ్మె అడ్డంకిగా మారిందని అధికారులు భావిస్తున్నారు




# 30 రోజులు కస్టడీలో ఉంటే ప్రధాని, సీఎం పదవులు కోల్పోయే కీలక బిల్లు

- లోక్‌సభలో విపక్షాల నిరసన
- వరుసగా 30 రోజులు కస్టడీలో ఉంటే సీఎం, పీఎం పదవి రద్దు
- ఐదేళ్లకు పైగా శిక్షపడే కేసులకు ఈ నిబంధన వర్తింపు
- ఇది ప్రభుత్వాలను అస్థిరపరిచే కుట్ర అంటూ విపక్షాల ఆందోళన
- కేంద్రంపై అసదుద్దీన్ ఒవైసీ ఆగ్రహం
- విపక్షాల నినాదాల మధ్య లోక్‌సభ మధ్యాహ్నానికి వాయిదా
- "నిరపరాధి అని నిరూపించుకునే వరకు ఎవరైనా నిర్దోషే అనేది మన చట్టబద్ధమైన పాలనలోని ప్రాథమిక సూత్రం - ఎంపీ మనీష్



తీవ్రమైన నేరారోపణలతో అరెస్టయి వరుసగా 30 రోజుల పాటు నిర్బంధంలో ఉండే ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి లేదా మంత్రులు తమ పదవిని కోల్పోయేలా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన బిల్లులు లోక్‌సభలో తీవ్ర దుమారాన్ని రేపాయి. ఈ సంచలన నిబంధనలతో కూడిన బిల్లులను కేంద్ర హోంమంత్రి అమిత్ షా బుధవారం సభలో ప్రవేశపెట్టగా, విపక్షాలు వ్యతిరేకించాయి.కనీసం ఐదేళ్ల శిక్ష పడే నేరానికి పాల్పడి, అరెస్టయి, నెల రోజులు కస్టడీలో ఉంటే 31వ రోజున వారి పదవి పోయేలా నిబంధనను చేర్చారు. వారు రాజీనామా చేయకపోయినా కొత్త నిబంధన ప్రకారం పదవిని కోల్పోతారు. దీనిని విపక్షాలు వ్యతిరేకిస్తున్నాయి.రాజ్యాంగ (130వ సవరణ) బిల్లు, - మిగతా 2 లో

# మహిళలకు పవన్ కల్యాణ్ కానుక

- 10 వేల మందికి చీరలు, పసుపు, కుంకుమల పంపిణీకి ఏర్పాట్లు
- పాదగయ క్షేత్రంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాల నిర్వహణ
- ఆగస్టు 22న ఐదు విడతలుగా కార్యక్రమం
- కూపన్ల ఆధారంగా సమయాల కేటాయింపు
- ఏర్పాట్లలో పోలీసులు, జనసేన వాలంటీర్లు
- ఉదయం 5 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు ఐదు విడతలుగా వరలక్ష్మీ వ్రతాలను నిర్వహిస్తారు



ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం ఎమ్మెల్యే పవన్ కల్యాణ్ తన నియోజకవర్గ మహిళలకు శ్రావణమాస కానుకను ప్రకటించారు. శ్రావణమాసంలో చివరి శుక్రవారాన్ని పురస్కరించుకుని, 10 వేల మంది మహిళలకు చీరలతో పాటు పసుపు, కుంకుమలను అందించేందుకు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు.ఈ నెల 22వ తేదీన పిఠాపురంలోని ప్రసిద్ధ శ్రీ పాదగయ క్షేత్రంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. అక్కడి ఉమా కుక్కుటేశ్వరస్వామి, పురుహూతిక అమ్మవారి ఆలయ ప్రాంగణంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు జరపనున్నారు. ఈ వ్రతాల్లో పాల్గొనే మహిళలకు ఈ కానుకలను అందజేయనున్నారు. కార్యక్రమం సజావుగా సాగేందుకు, రద్దీని నియంత్రించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.ఉదయం 5 గంటల నుంచి - మిగతా 2 లో

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
గురువారం 21 - 08 - 2025

# సంపాదకీయం

## యుద్ధం సశేషం



అటు రష్యా అధ్యక్షుడు, ఇటు అమెరికా అధ్యక్షుడు భారీ భద్రత మధ్య ఆర్భాటంగా తరలివెళ్ళిన అలాస్కా సమావేశం హిట్టయిందా లేదా అన్నది వేరే సంగతి, కానీ, వీరిద్దరి కలయికే చూడముచ్చటైన దృశ్యం. వందలేళ్ళక్రితం రష్యా చక్రవర్తులనుంచి అమెరికా చవుకగా కొనేసిన అలస్కాను ఎంపిక చేయడంలో ట్రంప్ తెలివి తేటలున్నాయో, ఏ దేశమేగినా అరెస్టయ్యే ప్రమాదం ఉన్న పుతిన్ తనదేశ సరిహద్దులకు దూరంగా పోదల్చుకోక అలాస్కా కోసం ఒత్తిడిచేశారో తెలియదు. పుతిన్‌కు ట్రంప్ ఎర్రతివాచీ పరిచినా, అమెరికాకు చెందిన నాలుగు ఎఫ్%-%35 విమానాలు, ఒక బీటూ బాంబర్ రష్యా అధ్యక్షుడి దిశగా ఎగురుతున్న ఆ దృశ్యాలు ఎన్నటికీ మరిచిపోలేనివి. ఓ నాలుగు విమానం బొమ్మలతో సాక్షాత్తూ రష్యా అధ్యక్షుడినే బెదిరించి దారికి తెచ్చుకోగలవా ట్రంప్ అంటూ సామాజిక మాధ్యమాల్లో ఎగతాళి చేసినవారికి, ఈ విమానవిన్యాసాల్లో ముఖస్తుతి ఉన్నది తప్ప, బెదిరింపులు లేవని తెలియకపోదు.దీనికి కొనసాగింపుగా, మరో దృశ్యం కూడా ప్రపంచం చూసింది. మొన్న ఫిబ్రవరిలో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీని బయటకు గెంటేసిన అమెరికా అధ్యక్షుడు ఇప్పుడు ఆలింగనాల స్థాయిలో ఎక్కడలేని ఆప్యాయతలూ కనబరిచారు. ఆర్నెల్ల క్రితం జెలెన్‌స్కీ దుస్తులు పరమచెత్తగా ఉన్నాయని మొఖం మీదే చెప్పేసిన అమెరికా పాత్రికేయుడికి కూడా ఇప్పుడు ఉక్రెయిన్ అధ్యక్షుడూ, ఆయన సూటూ తెగ నచ్చేశాయి. అవును, నాకూ అలాగే అనిపించింది, నేనూ అదే చెప్పాను అన్నారు ట్రంప్ ఆనందంగా. జెలెన్‌స్కీకి దక్కిన స్వాగతసత్కారాలు, మర్యాదలు, భేటీలో పూచిన నవ్వులపువ్వులు చూసినవారికి అప్పట్లో అమెరికా అధ్యక్షుడు ఇదే వ్యక్తిని ఛీత్కరించి బయటకు పంపేసిన దృశ్యాలు గుర్తుకు రాకతప్పవు. మహాబలుడైన పుతిన్‌ముందు నువ్వెంత, నీకున్న ఆయుధ బలమెంత అంటూ అవమానించి, కయ్యానికి కాలుదువ్వింది నువ్వేనంటూ అచ్చం పుతిన్ పరిభాషలో చెడామడా ఏకేయడం విస్మరించలేనివి. ఆ తరువాత ఉక్రెయిన్ అధ్యక్షుడు ఖరీదైన కప్పం సమర్పించుకోవడానికి సిద్ధపడిన ప్రభావం కూడా ఇప్పుడు కనిపిస్తున్న మార్పుకు ఒక కారణం కావచ్చు.పుతిన్‌తో భేటీ తరువాత, జెలెన్‌స్కీ మీద అమెరికా అధ్యక్షుడికి ఇలా ఎక్కడలేని ప్రేమాభిమానాలు పొంగుకొచ్చే ప్రమాదం ఉన్నదని తెలుసు కాబట్టే, ఏడు యూరప్ దేశాల నాయకులూ వెంట పరిగెత్తుకొచ్చారు. జెలెన్‌స్కీ మీద ఒత్తిడితెచ్చి పుతిన్ కోరుతున్న ఉక్రెయిన్ భూభాగాలను ట్రంప్ ఎక్కడ ధారపోస్తాడోనని వీరి అనుమానం. వీరితో కరచాలనాలు, ఫోటోసెషన్లు, ఇతరత్రా మర్యాదలకు లోటేమీ చేయలేదు కానీ, పుతిన్‌తో ఫోన్‌లో మాట్లాడటానికి వీరందరినీ నలభైనిముషాలపాటు ట్రంప్ నిరీక్షణలో ఉంచారని మాత్రం వార్తలు వచ్చాయి. మళ్లీ కలుద్దాం అంటూ, ఈమారు మాస్కోలో అని పుతిన్ అలాస్కాలోనే ట్రంప్‌తో ఓ మాటన్నారు. మాస్కోలో భేటీకి జెలెన్‌స్కీ అంగీకరించడని అమెరికా, రష్యా అధ్యక్షులకు తెలియదనుకోలేం. పుతిన్ రమ్మనడం, జెలెన్‌స్కీ సహా ఆయన పక్షాన ఉన్నవాళ్ళంతా దానిని కాదనడం జరిగిపోయాయి. ఏదో ఒకరోజు, అందరికీ అంగీకారమైన చోట పుతిన్%-%జెలెన్‌స్కీ కలిసికూర్చొని మాట్లాడుకుంటారని ట్రంప్ నమ్ముతున్నప్పటికీ, అది ఇప్పట్లో సాధ్యపడకపోవచ్చును. కాల్పుల విరమణ తరువాతే ఇటువంటి భేటీలకు సార్థకత ఉంటుందని యూరప్ నాయకుల వాదన. భూదానం సహా తన డిమాండ్లన్నింటికీ ఒప్పుకుంటే నేరుగా శాంతి ఒప్పందం మీదే సంతకాలు చేసుకోవచ్చునన్న పుతిన్ ప్రతిపాదన ట్రంప్‌కు కూడా ఇంపుగా ఉంది. కాల్పుల విరమణకు ఒప్పుకోనిపక్షంలో పుతిన్ చాలా పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని అలాస్కా బయలుదేరే ముందు హెచ్చరించిన ట్రంప్, వెనక్కు వచ్చిన తరువాత పుతిన్ పక్షానే మాట్లాడుతున్నట్టు యూరప్ దేశాధినేతలకు అనిపిస్తోంది. రష్యా%-%ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపడానికి ట్రంప్ అదేపనిగా కష్టపడుతున్నారు. అధికారంలోకి రాగానే ఆప్తమిత్రుడు పుతిన్‌కు ఓ మాటచెబితే యుద్ధం ఆగిపోతుందనుకున్నారు ఆయన. అది జరగకపోగా, ఆయుధాలకు, ఆంక్షలకు, హెచ్చరికలకూ కూడా బెదరకపోవడంతో మిత్రదేశాలమీద ఆర్థిక ఒత్తిడి పెంచి రష్యాను దారికి తెచ్చే ప్రయత్నం సాగిస్తున్నారు. యుద్ధం ఆపడానికి ట్రంప్ ప్రయత్నిస్తున్నప్పటికీ, పుతిన్ ఆవహించి ఉన్నంతకాలం అది సాధ్యపడదని యూరప్ దేశాధినేతల నమ్మకం.

## పిఠాపురం మహిళలకు పవన్ కల్యాణ్ కానుక

**మొదటిపేజీ తరువాయి –** మధ్యాహ్నం 12:30 గంటల వరకు ఐదు విడతలుగా వరలక్ష్మీ వ్రతాలను నిర్వహిస్తారు. ప్రతి విడతకూ అంబిక, భ్రమరాంబ, చాముండి, దుర్గ, ఈశ్వరి అని అమ్మవార్ల పేర్లతో నామకరణం చేశారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యే మహిళల కోసం గురువారం నుంచే కూపన్ల పంపిణీ ప్రారంభం కానుంది. ప్రతి కూపన్‌పై నిర్దిష్ట సమయాన్ని ముద్రిస్తారు. మహిళలు తమకు కేటాయించిన సమయానికి ఆలయానికి చేరుకోవాలని నిర్వాహకులు సూచించారు.మధ్యాహ్నం 1 గంట తర్వాత వచ్చే మహిళలకు కూడా కానుకలు అందజేస్తామని స్పష్టం చేశారు. ఈ బృహత్కార్యక్రమాన్ని దేవాలయ సిబ్బంది, పోలీసులు, జనసేన వాలంటీర్లు సమన్వయంతో పర్యవేక్షించనున్నారు.

## 'ప్రధానమంత్రి, సీఎంలు, మంత్రుల తొలగింపు బిల్లు' పై ప్రతిపక్షాల ఫైర్



**మొదటిపేజీ తరువాయి –** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 'ప్రధాని, సీఎంలు, మంత్రుల తొలగింపు బిల్లు'పై ప్రతిపక్షాలు మండిపడుతున్నాయి. రాజకీయ ప్రత్యర్థుల నుంచి అధికారాన్ని లాక్కునేందుకు బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే సర్కారు చేస్తున్న కుట్ర అని ఆరోపించాయి. దేశాన్ని పోలీస్ రాజ్యంగా మార్చేందుకు ప్రయత్నిస్తోందని, నియంతృత్వం వైపు నడిపిస్తోందంటూ బీజేపీపై ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఈ బిల్లు చట్టంగా మారితే ప్రతిపక్షాలకు చెందిన సీఎంలను పదవి నుంచి దింపేయడం కేంద్రానికి సులభమవుతుందని పార్టీల నేతలు ఆరోపిస్తున్నారు.ఈ బిల్లుపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ ఎక్స్ వేదికగా స్పందించారు. కేంద్రం తీసుకొచ్చిన బిల్లు రాజ్యాంగ విరుద్ధమని ఆమె ఆరోపించారు. రాజకీయ నేతల అవినీతిని అడ్డుకునేందుకే ఈ బిల్లు తెచ్చామంటూ బీజేపీ ప్రజల కళ్లకు గంతలు కడుతోందని విమర్శించారు. ప్రతిపాదిత బిల్లు చట్టంగా మారితే.. ఓ రాష్ట్ర ముఖ్యమంత్రిపై తప్పుడు కేసుతో 30 రోజులకు పైగా జైలులో పెట్టి బీజేపీ అధికారాన్ని లాక్కుంటుందని ప్రియాంక ఆరోపించారు. బిల్లు అప్రజాస్వామికమని, దురదృష్టకరమని ఆమె అన్నారు.

# రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌కు అదిరిపోయే ఆరంభం

**మొదటిపేజీ తరువాయి –** ఈ అద్భుతమైన ఆరంభం, రాష్ట్రంలో స్టార్టప్‌ల పట్ల యువతలో ఉన్న ఆసక్తికి, ప్రభుత్వ ప్రోత్సాహానికి నిదర్శనంగా నిలిచింది.బుధవారం నాడు మంగళగిరిలోని మయూరి టెక్ పార్కులో ఏర్పాటు చేసిన రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు, టాటా సన్స్ చైర్మన్ ఎన్. చంద్రశేఖరన్‌తో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే ఆవిష్కరణలకు ప్రధాన కేంద్రంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ఈ హబ్‌ను ఏర్పాటు చేశామని తెలిపారు. "రతన్ టాటా గారి నిరాడంబరత, దేశానికి ఆయన చేసిన సేవ అందరికీ ఆదర్శం. ఆయన ఆలోచనలను భవిష్యత్ తరాలకు అందించాలనే సదుద్దేశంతో, 'గివ్ బ్యాక్ టు ది సొసైటీ' అనే ఆయన విధానాన్ని స్ఫూర్తిగా తీసుకుని ఈ ఇన్నోవేషన్ హబ్‌కు శ్రీకారం చుట్టాం" అని చంద్రబాబు వివరించారు. ఈ హబ్ ద్వారా యువతలోని వినూత్న ఆలోచనలను గుర్తించి, వాటిని విజయవంతమైన వ్యాపారాలుగా మార్చేందుకు అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.

**రాష్ట్రవ్యాప్తంగా విస్తరణ.. ఇంటికో పారిశ్రామికవేత్త లక్ష్యం**

ఈ ఇన్నోవేషన్ కేంద్రాలను కేవలం అమరావతికే పరిమితం చేయకుండా 'హబ్ అండ్ స్పోక్' మోడల్‌లో రాష్ట్రవ్యాప్తంగా విస్తరిస్తున్నట్లు సీఎం తెలిపారు. అమరావతి ప్రధాన కేంద్రంగా పనిచేస్తుండగా, విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి, అనంతపురంలో అనుబంధ కేంద్రాలు పనిచేస్తాయని చెప్పారు. భవిష్యత్తులో రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లోనూ ఇన్నోవేషన్ కేంద్రాలు ఏర్పాటు చేసి, స్థానిక యువతకు అవకాశాలు కల్పించాలనేది తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. "ప్రతి కుటుంబం నుంచి ఒక పారిశ్రామికవేత్త రావాలనేదే నా నినాదం. ఈ లక్ష్య సాధనలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ కీలక పాత్ర పోషిస్తుంది" అని ఆయన పేర్కొన్నారు. సరైన ప్రభుత్వ విధానాలతో సంపద సృష్టించడం ద్వారానే సంక్షేమం సాధ్యమవుతుందని, గతంలో ఐటీ రంగాన్ని ప్రోత్సహించిన తరహాలోనే ఇప్పుడు స్టార్టప్‌లకు ఊతమిస్తున్నామని అన్నారు.

**టెక్నాలజీతో అభివృద్ధి.. అమరావతిలో క్వాంటం వ్యాలీ**

టెక్నాలజీ వల్ల ఉద్యోగాలు పోతాయన్న వాదనను తాను నమ్మనని, టెక్నాలజీ కొత్త అవకాశాలను సృష్టిస్తుందని చంద్రబాబు అన్నారు. వ్యవసాయం, విద్య, వైద్యం, రక్షణ వంటి అనేక రంగాల్లో ఆవిష్కరణలకు అపారమైన అవకాశాలున్నాయని యువతకు సూచించారు. "అమరావతి నగరాన్ని క్వాంటం కంప్యూటింగ్ హబ్‌గా అభివృద్ధి చేస్తాం. క్వాంటం వ్యాలీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటివి భవిష్యత్తులో విప్లవాత్మక మార్పులు తేబోతున్నాయి. ఈ అవకాశాలను అందిపుచ్చుకునేలా రాష్ట్రాన్ని సిద్ధం చేస్తున్నాం" అని తెలిపారు. ఒకవైపు సంపద సృష్టిస్తూ, మరోవైపు 'పీ4' (ప్రజా భాగస్వామ్యంతో పేదరికంపై పోరాటం) ద్వారా పేదల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తామని, 'వెల్తీ, హెల్తీ, హ్యాపీ సొసైటీ'గా ఏపీని మారుస్తామని పునరుద్ఘాటించారు.టాటా సన్స్ చైర్మన్ చంద్రశేఖరన్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనికతతో అతి తక్కువ సమయంలోనే ఇన్నోవేషన్ హబ్‌కు రూపమిచ్చారని ప్రశంసించారు. స్టార్టప్‌లకు ఇదొక అద్భుతమైన అవకాశమని, ఆరోగ్యం నుంచి వ్యవసాయం వరకు అనేక రంగాల్లో వినూత్న పరిష్కారాలు కనుగొనేందుకు ఈ కేంద్రం వేదికగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రులు నారా లోకేశ్, నాదెండ్ల మనోహర్, టీజీ భరత్, భారత్ ఫోర్జ్ చైర్మన్ బాబా కల్యాణి, అమర్ రాజా బ్యాటరీస్ చైర్మన్ గల్లా జయదేవ్ తదితర పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు. అనంతరం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్టార్టప్ కంపెనీల స్టాళ్లను ముఖ్యమంత్రి సందర్శించి, వారి ఉత్పత్తులను పరిశీలించారు.

# ఆవిష్కరణలకు వనరులు అడ్డంకి కాదు

**మొదటిపేజీ తరువాయి –** అడ్డంకి కాదు, వినూత్నమైన ఆలోచనలే ముఖ్యం... ప్రతి యువకుడు విద్యార్థి దశ నుంచే మెరుపులాంటి ఆలోచనలతో ఆవిష్కరణలపై దృష్టి పెట్టాలని పిలుపునిచ్చారు. మంగళగిరి సమీపంలోని ఎన్ హెచ్-16 పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన 'రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్' ప్రారంభోత్సవ కార్యక్రమంలో నారా లోకేశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర భవిష్యత్తుకు సంబంధించిన కీలకమైన దార్శనికతను ఆవిష్కరించారు.

**రతన్ టాటా ఆశయాలకు అంకితం**

ఈ ఇన్నోవేషన్ హబ్ కేవలం ఒక భవనం కాదని, రాష్ట్రంలోని లక్షలాది మంది యువత ఆశలకు, ఆకాంక్షలకు ప్రతిరూపమని మంత్రి లోకేశ్ అభివర్ణించారు. "భరతమాత ముద్దుబిడ్డ, అత్యున్నత నైతిక విలువలు కలిగిన మహోన్నత వ్యక్తి శ్రీ రతన్ టాటా జీ స్ఫూర్తితో ఈ కేంద్రాన్ని నెలకొల్పాం. ఆయన కన్నుమూసినప్పుడు మేం క్యాబినెట్ సమావేశంలో ఉన్నాం. ఆ మహనీయుడి సేవలకు గుర్తుగా, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలనే సంకల్పంతో ఈ హబ్‌ను ఆయన ఆదర్శాలకు అంకితం చేస్తున్నాం" అని లోకేశ్ భావోద్వేగంగా తెలిపారు.

**ప్రతి ఇంటికి ఒక పారిశ్రామికవేత్త**

ఈ సందర్భంగా నారా లోకేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయాలను వివరిస్తూ, గతంలో ప్రతి ఇంటికి ఒక ఐటీ నిపుణుడు ఉండాలని ఆయన ఆకాంక్షించారని, నేడు రాష్ట్రంలోని 1.3 కోట్ల కుటుంబాల్లో ప్రతి ఇంటి నుంచి ఒక పారిశ్రామికవేత్త తయారుకావాలని లక్ష్యంగా పెట్టుకున్నారని వెల్లడించారు.

చంద్రబాబు కూడా ఒక విజయవంతమైన పారిశ్రామికవేత్త అని, హెరిటేజ్ సంస్థను ప్రారంభించడానికి ముందు ఆయన మూడుసార్లు విఫలమయ్యారని గుర్తుచేశారు."చిత్తూరు జిల్లా రైతులకు మేలు చేయాలన్న సంకల్పంతో ప్రారంభించిన హెరిటేజ్, నేడు 12 రాష్ట్రాల్లో రూ.5 వేల కోట్ల వ్యాపార సామ్రాజ్యంగా విస్తరించింది. వైఫల్యాలు ఎదురైనా పట్టుదల, నిబద్ధతతో పనిచేస్తే అద్భుతాలు సాధించవచ్చనడానికి ఇదే నిదర్శనం" అని అన్నారు. చంద్రబాబు పని రాక్షసుడని, ఉదయం 10 గంటలకు ఒక పని అప్పగిస్తే, 15 నిమిషాలకే దాని పురోగతి గురించి అడుగుతారని, ఆయనతో కలిసి పనిచేయడం కష్టమైనా రాష్ట్రానికి ఎంతో మేలు జరుగుతుందని లోకేశ్ వ్యాఖ్యానించారు.

**ఆవిష్కర్తలకు పారిశ్రామిక దిగ్గజాల అండ**

యువ ఆవిష్కర్తలకు కేవలం ప్రభుత్వమే కాకుండా, పారిశ్రామిక దిగ్గజాలు కూడా అండగా నిలిచేలా ఒక ప్రత్యేకమైన నమూనాను రూపొందించినట్లు మంత్రి తెలిపారు. అమర్ రాజా, గ్రీన్ కో, జిందాల్, అదానీ, టాటా గ్రూప్ వంటి సంస్థలు యువత ఆలోచనలకు మార్గనిర్దేశం చేసేందుకు సిద్ధంగా ఉన్నాయన్నారు. "టాటా గ్రూప్ చైర్మన్ చంద్రశేఖరన్ గారు ఏపీ పెట్టుబడుల టాస్క్ ఫోర్స్ కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించి మమ్మల్ని ముందుకు నడిపిస్తున్నందుకు ప్రత్యేక ధన్యవాదాలు" అని లోకేశ్ పేర్కొన్నారు. ఆవిష్కరణలంటే కేవలం ఐటీ రంగమే కాదని, గ్రామీణ స్థాయి నుంచి ప్రపంచ స్థాయి వరకు ఆరోగ్యం, బయో డిగ్రేడబుల్ ఉత్పత్తుల వంటి అన్ని రంగాల్లోనూ వినూత్న ఆవిష్కరణలకు అపార అవకాశాలున్నాయని ఆయన సూచించారు.

**డబుల్ ఇంజన్ సర్కారుతో ప్రగతి**

గత 14 నెలల కూటమి పాలనలో స్నేహపూర్వక పారిశ్రామిక విధానాలతో రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు ఆకర్షించగలిగామని మంత్రి లోకేశ్ తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'స్టార్టప్ ఇండియా', 'స్టాండప్ ఇండియా', 'మేకిన్ ఇండియా' వంటి పథకాల మద్దతుతో రాష్ట్రాన్ని తయారీ రంగ కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామన్నారు.

"ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పుడు డబుల్ ఇంజన్ సర్కారు చురుగ్గా పనిచేస్తోంది. ప్రధాని మోదీ, ముఖ్య మంత్రి చంద్రబాబు నాయకత్వంలో ఏపీ త్వరలోనే భారతదేశ ఆవిష్కరణల కేంద్రంగా మారుతుందని నేను హామీ ఇస్తున్నాను" అని లోకేశ్ ధీమా వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో మంత్రులు నాదెండ్ల మనోహర్, టీజీ భరత్, టాటా గ్రూప్ చైర్మన్ ఎన్. చంద్రశేఖరన్, భారత్ ఫోర్జ్ చైర్మన్ బాబా కళ్యాణి, అమర్ రాజా గ్రూప్ చైర్మన్ గల్లా జయదేవ్, పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్, ఐటీ శాఖ కార్యదర్శి కాటంనేని భాస్కర్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

# 30 రోజులు కస్టడీలో ఉంటే ప్రధాని, సీఎం పదవులు కోల్పోయే కీలక బిల్లు

**మొదటిపేజీ తరువాయి –** జమ్ము కశ్మీర్ పునర్వ్యవస్థీకరణ (సవరణ) బిల్లు, కేంద్ర పాలిత ప్రాంతాల ప్రభుత్వ (సవరణ) బిల్లులను అమిత్ షా సభ ముందు ఉంచారు. ఈ బిల్లులు కేంద్ర, రాష్ట్ర స్థాయిల్లోని ప్రజా ప్రతినిధులకు వర్తించేలా కొత్త చట్టపరమైన నిబంధనలను ప్రతిపాదిస్తున్నాయి.ఈ బిల్లులను ప్రవేశపెట్టడాన్ని ఎంఐఎం అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ తీవ్రంగా వ్యతిరేకించారు. ఇది అధికారాల విభజన సూత్రానికి విరుద్ధమని ఆయన అన్నారు. "ఈ బిల్లుతో కార్యనిర్వాహక సంస్థలే న్యాయమూర్తిగా, జ్యూరీగా, శిక్ష అమలు చేసే వారిగా తయారవుతాయి... వాటికి అపరిమిత అధికారాలు లభిస్తాయి. ప్రభుత్వాలను అస్థిరపరిచేందుకు ఈ నిబంధనలను దుర్వినియోగం చేయవచ్చు" అని ఒవైసీ తీవ్రంగా ఆరోపించారు.కాంగ్రెస్ ఎంపీ మనీష్ తివారీ కూడా ఈ బిల్లులు రాజ్యాంగ మౌలిక స్వరూపాన్నే దెబ్బతీసేలా ఉన్నాయని విమర్శించారు. "నిరపరాధి అని నిరూపించుకునే వరకు ఎవరైనా



నిర్దోషే అనేది మన చట్టబద్ధమైన పాలనలోని ప్రాథమిక సూత్రం. కానీ ఈ బిల్లు ఆ సూత్రాన్నే మార్చేలా ఉంది. ఇది ఒక కార్యనిర్వాహక అధికారిని ప్రధానమంత్రి కంటే ఉన్నత స్థానంలో నిలబెడుతుంది" అని ఆయన లోక్‌సభలో అన్నారు.విపక్ష సభ్యులు నినాదాలతో వెల్‌లోకి దూసుకెళ్లడంతో సభలో గందరగోళం నెలకొంది. ఈ బిల్లులను హడావుడిగా తీసుకువచ్చారని ఆరోపించారు. గుజరాత్ హోంమంత్రిగా ఉన్న సమయంలో అమిత్ షా అరెస్టయిన అంశాన్ని కాంగ్రెస్ ఎంపీ కేసీ వేణుగోపాల్ లేవనెత్తారు.అమిత్ షా స్పందిస్తూ, బిల్లులను హడావుడిగా తీసుకురాలేదని, సంయుక్త పార్లమెంటరీ కమిటీ పరిశీలనకు పంపనున్నట్లు తెలిపారు. తాను గుజరాత్ హోంమంత్రిగా ఉన్నప్పుడు అరెస్టుకు ముందే నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేశానని అమిత్ షా గుర్తు చేశారు. కోర్టు తనను నిర్దోషిగా ప్రకటించాకే ప్రభుత్వంలో చేరానని తెలిపారు. విపక్షాల నిరసనల నడుమ లోక్‌సభ స్పీకర్ సభను మధ్యాహ్నం 3 గంటల వరకు వాయిదా వేశారు.

# హైదరాబాద్ అభివృద్ధిని అడ్డుకునే వారికి ప్రజలే అడ్డుకట్ట వేయాలి

**మొదటిపేజీ తరువాయి –** మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు.మూసీ ప్రక్షాళన ఎందుకు అడ్డుకుంటున్నారు? : గూగుల్‌లాంటి ప్రముఖ సంస్థల్లో తెలుగువారు పెద్ద పదవుల్లో ఉన్నారని రేవంత్ రెడ్డి తెలిపారు. మన ప్రాంత విద్యార్థులు ఇక్కడే చదువుకోవాలని పలు సంస్థలు నిర్మించారని ఆయన గుర్తు చేశారు. హైటెక్ సిటీ కట్టినప్పుడు అవహేళన చేశారని అన్నారు. హైదరాబాద్ నగరం సింగపూర్, టోక్యోతో పోటీ పడుతోందని, మన వద్ద అన్ని ఉన్నప్పుడు చిత్తశుద్ధితో పని చేయడం కావాలని, అమెరికాలో మన ఐటీ నిపుణులు పని చేయడం ఆపేస్తే స్తంభించిపోతుందని పేర్కొన్నారు.

**హైదరాబాద్ అభివృద్ధిని అడ్డుకునే వారికి ప్రజలే అడ్డుకట్ట వేయాలి**

తెలంగాణ రాష్ట్రంలో శాంతి భద్రతలతో కూడిన ఉద్యోగ భద్రత ఇచ్చామని, రాబోయే పది సంవత్సరాల్లో వన్ బిలియన్ డాలర్ల ఎకానమీగా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. ప్రస్తుతం మూసీ ప్రక్షాళన ఎందుకు అడ్డుకుంటున్నారని, మూసీ మురికిలో బతకాలని పేదలు ఎందుకు అనుకుంటారని ప్రశ్నించారు. తెలంగాణ రైజింగ్ 2047తో అభివృద్ధి చేసుకుందామని, మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ జరగాలని తెలిపారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో సరైన సౌకర్యాలు లేవని, అన్ని సౌకర్యాలతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పిస్తుందని వివరించారు.పాతబస్తీ ఓల్డ్ సిటీ కాదు – ఒరిజినల్ సిటీ : హైదరాబాద్ అభివృద్ధిని అడ్డుకొనే వారికి ప్రజలే అడ్డుకట్ట వేయాలని, ఫ్యూచర్ సిటీ నిర్మాణం, మూసీ ప్రక్షాళన కొంతమందికి ఇష్టం లేదని, తెలంగాణ సమగ్ర అభివృద్ధికి 2047 ప్రణాళికను సిద్ధం చేస్తున్నామని తెలిపారు. హైదరాబాద్ పాత బస్తీ ఓల్డ్ సిటీ కాదని, ఒరిజినల్ సిటీ అని చెప్పారు. మూసీ ప్రక్షాళనతో ఓల్డ్ సిటీకి పూర్వ వైభవాన్ని తీసుకొస్తామని హామీ ఇచ్చారు. అన్ని సౌకర్యాలతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు నిర్మించబోతున్నామని, రాష్ట్ర ప్రభుత్వానికి రూపాయి ఖర్చు లేకుండా కార్యాలయాలు నిర్మిస్తున్నామని అన్నారు. నగర అభివృద్ధి అడ్డుకునే వారు మనకు శత్రువేనని, హైదరాబాద్ అభివృద్ధిని అడ్డుకునే వారికి ప్రజలే అడ్డుకట్ట వేయాలని రేవంత్ వ్యాఖ్యానించారు."1994 నుంచి 2014 వరకు హైదరాబాద్‌ను అప్పటి సీఎంలు అభివృద్ధి చేశారు. హైదరాబాద్ అభివృద్ధిలో చంద్రబాబు, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పాత్ర ఉంది. మూసీ ప్రాంతంలో అభివృద్ధి జరగాలని ప్రభుత్వం సంకల్పిస్తుంది. మూసీ పరివాహక ప్రాంతంలో నైట్ ఎకానమీ రావాలని ప్రభుత్వం కోరుకుంటుంది. మెట్రో విస్తరణ, మూసీ ప్రక్షాళన జరగాలి. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో సరైన సౌకర్యాలు లేవు. అన్ని సౌకర్యాలతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు నిర్మించాలని ప్రభుత్వం సంకల్పిస్తుంది. హైదరాబాద్ అభివృద్ధిని అడ్డుకునేవారికి ప్రజలే అడ్డుకట్ట వేయాలి."

# 2 లక్షల టన్నుల ఎరువులు తీసుకువచ్చేవారికి మద్దతు



**మొదటిపేజీ తరువాయి –** కేటీఆర్ అన్నారు. యూరియా కోసం రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం చేతకానితనం వల్ల ఇలాంటి పరిస్థితి దాపురించిందని విమర్శించారు.ఎరువుల బస్తాల కోసం రైతులు ఎన్నో అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో ఎప్పుడూ ఇలాంటి దుస్థితి రాలేదని గుర్తు చేశారు. వ్యవసాయ శాఖపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎలాంటి సమీక్ష చేయలేదని అన్నారు. ముందస్తు ప్రణాళిక లేకుండా పాలన సాగిస్తున్నారని దుయ్యబట్టారు.బీఆర్ఎస్ నేతలపై కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యవసాయ శాఖతో ఇతర శాఖలకు సమన్వయం లేకుండా పోయిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క నిర్వాకం కారణంగా రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు.ఒక రైతు 3 బస్తాల యూరియా తీసుకుంటే నాన్-బెయిలబుల్ కేసు పెట్టారని విమర్శించారు. కాంగ్రెస్ నేతలు బ్లాక్ మార్కెట్‌లో యూరియా విక్రయిస్తున్నారని ఆరోపించారు. ఢిల్లీకి 51 సార్లు వెళ్లిన రేవంత్ రెడ్డి ఒక్క బస్తా యూరియా కూడా తీసుకురాలేకపోయారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్, బీజేపీ రెండు పార్టీలు రైతులను మోసం చేస్తున్నాయని కేటీఆర్ ఆరోపించారు.

# 17వ రోజుకు చేరుకున్న సినీ కార్మికుల సమ్మె



**మొదటిపేజీ తరువాయి –** గత 17 రోజులుగా హైదరాబాద్‌లో కొనసాగుతున్న సినీ కార్మికుల సమ్మె వ్యవహారంలో తెలంగాణ ప్రభుత్వం జోక్యం చేసుకుంది. సమ్మె కారణంగా తెలుగుతో పాటు ఇతర భాషల సినిమా షూటింగులు కూడా నిలిచిపోవడంతో ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని ముఖ్యమంత్రి ఉన్నతాధికారులను ఆదేశించారు. ప్రభుత్వ జోక్యంతో కీలక పరిణామాలు చోటుచేసుకోనున్నాయి. హైదరాబాద్‌ను దేశంలోనే ప్రధాన సినిమా హబ్‌గా మార్చాలన్న ప్రభుత్వ లక్ష్యానికి ఈ సమ్మె అడ్డంకిగా మారిందని అధికారులు భావిస్తున్నారు. రాష్ట్ర సినిమా పాలసీపై కూడా ఇది తీవ్ర ప్రభావం చూపుతుందని ప్రభుత్వం ఆందోళన చెందుతోంది. ఈ నేపథ్యంలో, సమస్య పరిష్కారానికి అధికారులు ఇప్పటికే ఫిల్మ్ ఛాంబర్ ప్రతినిధులతో ఒక విడత చర్చలు జరిపారు. దీనికి కొనసాగింపుగా, ఈరోజు ఫెడరేషన్ నాయకులతో కూడా సమావేశం కానున్నారు. డీజీపీ సైతం ఫెడరేషన్ నేతలతో మాట్లాడనున్నట్లు తెలుస్తోంది.

## రైతులకు మద్దతుగా ధర్నాలో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి...



**నర్సంపేట తెలంగాణ సేన** :రైతులు యూరియా బస్తాల కోసం ఉదయం 3 గంటల నుంచి లైన్లో నిలబడితే రైతులకు ఇప్పటివరకు ఒక్క యూరియా బస్తా కూడా ఇవ్వకపోవడం బాధాకరం నియోజకవర్గంలోని రైతులు రైతు వేదికల వద్ద,పాక్స్ గోదాముల వద్ద పడి కాపులకాస్తున్నా స్థానిక ఎమ్మెల్యే గాని వ్యవసాయ శాఖ మంత్రి గాని ముఖ్యమంత్రి గాని సమీక్ష సమావేశాలను నిర్వయించకపోవడం రైతులను నిర్లక్ష్యం చేయడమే..

## ఆదయ్య నగర్ లో ఉచిత వైద్య శిబిరం



**మోండా మార్కెట్, ఆగస్టు 20** : జనహిత సేవా ట్రస్ట్, నైటింగేల్ సోషల్ వెల్ఫేర్ సొసైటీ, రెయిన్ బో హెూమ్స్, కిమ్స్ ఫౌండేషన్ ల సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. మోండా మార్కెట్ డివిజన్ లోని ఆదయ్య నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో జరిగిన శిబిరంలో కిమ్స్ ఆస్పత్రి డాక్టర్ లు 150 మందికి ఉచితంగా బీపీ, షుగర్ పరీక్షించి, ఆరోగ్య సలహాలను, మందులు కూడా అందజేశారు. భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో ప్రతి ఒక్కరికి రక్తంలో హిమోగ్లోబిన్ శాతం పరీక్షించి, రక్తహీనత ఉన్నవారికి ఐరన్ టాబ్లెట్లను అందజేశారు. ఈ శిబిరంలో పాఠశాల హెచ్ ఎం స్వరూప, జనహిత సేవా ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నర్సింహ మూర్తి, కోఆర్డినేటర్ నర్సింగ్ రావు, భారత్ వికాస్ పరిషత్ ప్రతినిధి లీలారాణి, బాలభారతీ, రెయిన్ బో హెూమ్స్ సిటీ మేనేజర్ క్రాంతి కిరణ్, నైటింగేల్ సంస్థ ప్రాజెక్ట్ ఇంచార్జి నమ్రత జైస్వాల్, ఉదయరాణి, హెూమ్ మేనేజర్ లక్ష్మీ, సిబ్బంది హారతి, లత, సిబిసి కోఆర్డినేటర్లు రాజు, నాగభూషణం, రామస్వామి, కిమ్స్ ఫౌండేషన్ కో ఆర్డినేటర్ జే.విక్రమ్, స్థానిక కాంగ్రెస్ నాయకుడు శివ కుమార్ పాల్గొన్నారు.

## ఉత్తమ అవార్డు గ్రహీత కు సన్మానం



**బైంసా:ఆగష్టు 20:తెలంగాణ సేన న్యూస్.** : బైంసా రూరల్ పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న భూమన్న స్వతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉద్యోగిగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు స్వీకరించిన సందర్భంగా, బుధవారం బైంసా పట్టణంలోని గంగపుత్ర యువతరంగం కార్యక్రమంలో సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు, రాబోయే రోజుల్లో మరిన్ని విజయాలను సొంతం చేసుకోవాలని ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో గంగపుత్ర ఉద్యోగ సంఘం నాయకులు రాజేశ్వర్, యువ తరంగిణి జిల్లా అధ్యక్షులు మోహన్, గంగపుత్ర సంఘం నాయకులు శివరాత్రి దత్తాత్రేయ, భోజన్న, తదితరులు పాల్గొన్నారు,

## ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఘనంగా శ్రావణ మాసం బోనాలు



**తెలంగాణ సేన న్యూస్.** , సిద్దిపేట జిల్లా కేంద్రంలో బుదవారం ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ సిద్దిపేట జిల్లా అధ్యక్షురాలు స్వప్న ఆధ్వర్యంలో మహిళలు పెద్ద ఎత్తున శ్రావణ మాసం బోనాలు అమ్మవారికి సమర్పించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ హైదరాబాద్, సికింద్రాబాద్ లో నిర్వహించే విదంగా సిద్దిపేట లో శ్రావణ మాసం బోనాలు ఆర్యవైశ్యులు నిర్వహించడం అభిందనీయం అని ఘనంగా శ్రావణ మాసం బోనాలు నిర్వహించిన నిర్వాహకులను అభినందించారు

## బీ.సీ ల సత్యాగ్రహ దీక్షను విజయవంతం చేయండి



**నిర్మల్ :ఆగష్టు 20:తెలంగాణ సేన న్యూస్.**: బీసీ రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ..ఈనెల 25న హైదరాబాద్ లోని ఇందిరాపార్క్ వద్ద రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య చేపట్టనున్న బీసీల సత్య గ్రహ దీక్షను విజయవంతం చేయాలని బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ కోదూరి చంద్రయ్య పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ వద్ద మాట్లాడారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తూ ..రాష్ట్ర ప్రభుత్వ ముందుకు వెళ్లాలని డిమాండ్ చేశారు. రిజర్వేషన్లు అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఘర్షణ పద్ధతిలో కాకుండా ప్రత్యామ్నాయ పద్ధతి ఆలోచించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వంతో చర్చించి రిజర్వేషన్లు అమలయ్యే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు లేకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తే అధికార కాంగ్రెస్ పార్టీకి బీసీలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. జిల్లా నుంచి పెద్ద ఎత్తున బీసీలందరూ.. సత్యాగ్రహ దీక్షకు కదిలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నవ సంఘర్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు అప్క గజేందర్ యాదవ్, జిల్లా అధ్యక్షుడు ఫిరోజ్, అధికార ప్రతినిధి జుట్టు వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డును బురద రోడ్డుగా మార్చిన గ్రామపంచాయతీ అధికారులు





**బాసర :ఆగష్టు 20:తెలంగాణ సేన న్యూస్.** నిర్మల్ జిల్లా బాసర మండల కేంద్రంలోని బోర్ర గణేష్ కాలనీ సీసీ రోడ్లను బురద రోడ్డుగా గ్రామపంచాయతీ అధికారులు మార్చి వేశారు. బాసర గ్రామంలోని రోడ్లు చినుకు పడితే చిత్తడిగా మారే విధంగా అధికారులు సీసీ రోడ్లపై మొరం వేసి రోడ్లను బురదమయం చేశారు. గతంలో 2022 వ సంవత్సరం అప్పటి తెలంగాణ ప్రభుత్వం బోర్ర గణేష్ కాలనీకి 9 లక్షల రూపాయల నిధులతో సిసి రోడ్డు కు అనుమతి ఇచ్చింది. గ్రామానికి చెందిన ఒక కాంట్రాక్టర్ ఈ రోడ్డు పనులను చేయడానికి అగ్రిమెంట్ తీసుకున్నాడు. బోర్ర గణేష్ కాలనీకి చెందిన వార్డు సభ్యుడు ఈ రోడ్డును వేయొద్దు అంటూ కాంట్రాక్టర్ కు అడ్డుపడ్డాడు. దీంతో రోడ్డు పనులు ఆగిపోయాయి. రోడ్డు పూర్తిగా గుంతల మయం అవ్వడంతో స్థానిక గ్రామపంచాయతీ అధికారులు ఈ సీసీ రోడ్డుపై మొరం వేసి చేతులు దులుపుకున్నారు. ప్రస్తుతం ఈ రోడ్డు వర్షాల కారణంగా బురదమయంగా మారింది. బాసర గ్రామపంచాయతీ కి చెందిన అధికారులు ఈ రోడ్డుకు మల్లి తొమ్మిది లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు అనుమతిని ఇచ్చారు. గ్రామానికి చెందిన సదరు కాంట్రాక్టర్లు ఈ కాలనీకి చెందిన సిసి రోడ్డు పనులను చేయడానికి నిరాకరిస్తున్నారు. గతంలో కాలనీకి చెందిన వార్డు సభ్యుడు వచ్చి తన అపరాధాన్ని ఒప్పుకుంటే తప్ప ఈ రోడ్డు పనులు మొదలు పెట్టమని సదరు కాంట్రాక్టర్ అంటున్నారు.

### స్థానిక ఎమ్మెల్యేకు వినతి పత్రం

ముధోల్ నియోజకవర్గం ఎమ్మెల్యే రామారావు పటేల్ కు బాసర గ్రామానికి చెందిన బోర్ర గణేష్ కాలనీవాసులు వినతి పత్రం అందజేశారు. ఈ వినతి పత్రంపై స్పందించిన ఎమ్మెల్యే తక్షణమే బాసర మండల కేంద్రంలోని బోర్ర గణేష్ కాలనీలో సిసి రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తానని తెలిపారు.

# తెలంగాణ సినిమా వేదిక రౌండ్ టేబుల్ సమావేశం




**హైదరాబాద్, తెలంగాణ సేన న్యూస్:** తెలంగాణ రాష్ట్రం వచ్చి 12 సంవత్సరాలు అవుతుంది నీళ్లు నిధులు నియమకాలే కాదు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాల స్వేచ్ఛ నినాదాలు కూడా రాష్ట్ర ఏర్పాటులో భాగంగా ఉన్నాయి ఆ లక్షల్లో భాగంగా ఉన్న తెలంగాణ సినిమా రంగానికి నేటికీ విముక్తి లభించలేదు ఆంధ్ర సినిమా పెద్దలకు కౌగిలిలో తెలంగాణ సీనియర్ రంగం బంధించబడి ఉన్నది మన రాష్ట్రం మనసేనివి నిర్మాణం విభజన కాగితాలకే పరిమితమైంది కానీ అమలుకు నోచుకోలేదు సినీ రంగంలో నేడు జరుగుతున్న అన్ని రకాల సమస్యలు పరిష్కారం కోసం పనిచేయడం మా కర్తవ్యం మా లక్ష్యం ఇదే మా నినాదం ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణపై జరిగిన దోపిడీ ఆధిపత్యాన్ని మనం చూసాం అదే ఆధిపత్య శనిరంగంపై నేటికీ జరుగుతుంది సినీ రంగాన్ని అభివృద్ధి చేసేందుకు వందల ఎకరాల విలువైన ప్రభుత్వ స్థలాలను తీసుకొని స్టూడియోలు తీసుకున్న ఆంధ్ర సినీ పెద్దలు నేడు మన తెలంగాణ సినిమాను అనగా దొరుకుతున్నారు రాష్ట్ర సాధించుకున్న తర్వాత కూడా ఆంధ్ర సినిమా పెద్దమనుషులు వ్యాపారం మూడు పూలు ఆరు కాయలు దినదిన పరమార్థమనమవుతుంది తెలంగాణ శని నిర్మాతలు డైరెక్టర్లు మాత్రం అప్పుల ఊబిలో నెట్టబడుతున్నారు. స్టూడియోలు థియేటర్లు సినిమా 24 క్రాఫ్ట్ పై మొత్తం ఆధిపత్యం ఆంధ్ర వాళ్ళది కాదు కాదు మొత్తం తెలంగాణ శని రంగం పైన కూడా అధిపతి వాళ్లదే కొనసాగుతుంది జానపదం సబ్ బండ జాతుల సంస్కృతి తెలంగాణ పల్లె కళా ప్రపంచానికి అరవిల్లుగా విరజింబిన తెలంగాణ నేడు సినీ రంగం అభివృద్ధి నోచుకోవడం లేదు. ప్రతి ఒక్క రూ పరిశీలించవలసింది అంశం పైడి జయరాజు, ప్రభాకర్ రెడ్డి, కత్తి కాంతారావు. సి నారాయణ రెడ్డి. వేణుమాధవ్. ఇలా చెప్పుకుంటూ పోతే తెలంగాణ శనీరంగం మట్టి బిడ్డలు అనేకమంది ఉన్నారు సినిమా రంగంలో వారు చేసిన కృషి నేడు స్వరాష్ట్రంలో ఎందుకు గుర్తింపు లభించడం లేదు సినిమా అంటే కేరాఫ్ ఆంధ్రులేనా? ఈ గడ్డపై మన గుర్తింపు లేదా? అవార్డులు రివార్డులు పారితోష్యాలు కూడా వాళ్లకేనా ఫిలిం చాంబర్లను స్టూడియోలు ఉమ్మడి సినిమా ఆస్తులు వారసులు వాళ్లేనా? తెలంగాణ సినిమా వాళ్లకు అవకాశం లేదా? ఫిలిం ఛాంబర్ లో స్టూడియోలు సినిమా వాళ్ళ ఫోటోలు ఎందుకు లేవని అడగవలసిన దౌర్భాగ్య స్థితి మన స్వరాష్ట్రంలో ఏర్పడ్డది తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వ ప్రైవేటు రంగాలు చెందిన ఆస్తుల విభజన జరిగింది కానీ సినీ విభజన అంశం కాగితాలకే పరిమితమైనది తప్ప విభజనకు నోచుకోలేదు కారణాలు అనేకం ఆంధ్ర శని పెద్దల మనసులు మన రాజకీయ పార్టీ ఇలా నేతలు ఉన్న సంబంధాలు ప్రధాన కారణం అందుకే తెలంగాణ పూర్తి కావడం లేదు సినిమా అంటే రంగంలో నెలకొన్న సమస్యల పరిష్కారం గురించి ఇక్కడ పేర్కొనలేని అంశాలు ముడిపడి ఉన్నాయి అందుకే నేడు తెలంగాణ సినీవేదిక మీ ముందుకు వచ్చింది

**డిమాండ్లు**

ఆంధ్ర తెలంగాణ సినీ విభజన చట్టాన్ని అమలు చేయాలి

తెలంగాణ సినిమా పాలసీ తక్షణమే రూపొందించి అమలు చేయాలి . సినిమా అభివృద్ధి కోసం ప్రభుత్వ భూములను తీసుకొని రియల్ ఎస్టేట్ సంస్థగా మార్చిన కే రాఘవేంద్రరావు స్టూడియో పద్మాలయ స్టూడియో ఆనంద్ సినీ సర్వీస్ రామానాయుడు ఎన్బికె ఎస్టేట్ గోల్కొండ క్రాస్ రోడ్ ఎన్టీఆర్ ఆర్టికల్చర్ స్టూడియోస్ తక్షణమే ప్రభుత్వ స్వాధీన చేసుకోవాలి తెలంగాణ సినీ రంగానికి 50% వాడను ప్రభుత్వం కల్పించాలి 100 ఎకరాల్లో ప్రొఫెసర్ జయశంకర్ ఫిలిం యాక్టింగ్ స్కూల్ యూనివర్సిటీ ప్రభుత్వం ఏర్పాటు చేయాలి తెలంగాణ రాష్ట్రంలో నిర్మాణ చేయబోయే ప్రతి సినిమా 24 క్రాఫ్ట్ నుండి 50% తెలంగాణ వారు తీసుకోవాలి అలా తీసుకొని ఎడల తెలంగాణ సినిమాలకు ప్రశ్నిస్తుంది తెలంగాణ భాష యాస సంస్కృతిలో వచ్చే సినిమాలకు 50% సబ్సిడీ అందజేయాలి ప్రభుత్వమే బ్యాంకు గ్యారంటీలు ఇప్పించి ప్రోత్సహించాలి తెలంగాణ థియేటర్లు సిండికేట్ విధానాన్ని ప్రభుత్వం అరికట్టాలి

పెద్ద సినిమా టికెట్లు రేట్లు తినుబండారాలపై అధిక రేట్లు వసూలు చేయడానికి ప్రభుత్వం నియంత్రించాలి 1981 సినిమా థియేటర్ వర్కర్స్ ఎంప్లాయిస్ యాక్ట్ కు 24 క్రాఫ్ట్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి ఆంధ్ర సినిమాకు ఇచ్చిన గద్దర్ ఫిలిం అవార్డులు ప్రభుత్వ రద్దుచేసి తెలంగాణ వారికి ఇవ్వాలి పాల్గొన్నవారు ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన రాష్ట్ర అధ్యక్షులు లారా . తుమ్మల ప్రపల్ రామ్ రెడ్డిఁ మోహన్ బైరాగి . అలాగే ప్రముఖ సినిమా డైరెక్టర్ ఎన్ శంకర్ .కవి రచయిత నందిని సిద్ధారెడ్డి . నూతన నిర్మాత శంకర్ బాబు . ఏఐఎఫ్బ నాయకులు షేక్ షావలి గారు. స్ఫూర్తి భవన కార్మిక సంఘం నాయకులు సంపత్ సోమయ్య, తెలంగాణ ప్రజా ఫ్రంట్ నాయకులు కడమంచి రాంబాబు,

**సినిమా హీరో శ్రావణ్, తెలంగాణ సినిమా వేదిక రౌండ్ టేబుల్ సమావేశం**

తెలంగాణ రాష్ట్రం వచ్చి 12 సంవత్సరాలు అవుతుంది నీళ్లు నిధులు నియమకాలే కాదు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాల స్వేచ్ఛ నినాదాలు కూడా రాష్ట్ర ఏర్పాటులో భాగంగా ఉన్నాయి ఆ లక్షల్లో భాగంగా ఉన్న తెలంగాణ సినిమా రంగానికి నేటికీ విముక్తి లభించలేదు ఆంధ్ర సినిమా పెద్దలకు కౌగిలిలో తెలంగాణ సీనియర్ రంగం బంధించబడి ఉన్నది మన రాష్ట్రం మనసేనివి నిర్మాణం విభజన కాగితాలకే పరిమితమైంది కానీ అమలుకు నోచుకోలేదు సినీ రంగంలో నేడు జరుగుతున్న అన్ని రకాల సమస్యలు పరిష్కారం కోసం పనిచేయడం మా కర్తవ్యం మా లక్ష్యం ఇదే మా నినాదం

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వ ప్రైవేటు రంగాలు చెందిన ఆస్తుల విభజన జరిగింది కానీ సినీ విభజన అంశం కాగితాలకే పరిమితమైనది తప్ప విభజనకు నోచుకోలేదు కారణాలు అనేకం ఆంధ్ర శని పెద్దల మనసులు మన రాజకీయ పార్టీ ఇలా నేతలు ఉన్న సంబంధాలు ప్రధాన కారణం అందుకే తెలంగాణ పూర్తి కావడం లేదు సినిమా అంటే రంగంలో నెలకొన్న సమస్యల పరిష్కారం గురించి ఇక్కడ పేర్కొనలేని అంశాలు ముడిపడి ఉన్నాయి అందుకే నేడు తెలంగాణ సినీవేదిక మీ ముందుకు వచ్చింది పాల్గొన్నవారు ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన రాష్ట్ర అధ్యక్షులు లారా గారు. తుమ్మల ప్రపల్ రామ్ రెడ్డి. గారు మోహన్ బైరాగి గారు. అలాగే ప్రముఖ సినిమా డైరెక్టర్ ఎన్ శంకర్ కవి రచయిత నందిని సిద్ధారెడ్డి గారు. నూతన నిర్మాత శంకర్ బాబు, ఏఐఎఫ్బ నాయకులు షేక్ షావలి . స్ఫూర్తి భవన కార్మిక సంఘం నాయకులు సంపత్ సోమయ్య,తెలంగాణ ప్రజా ఫ్రంట్ నాయకులు కడమంచి రాంబాబు గారు .సినిమా హీరో శ్రావణ్ .తదితరులు పాల్గొని విజయవంతం చేశారుతదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

# హక్కులకై కలబడడమే కాదు బాధ్యతలకు నిలబడతాం

### టి పి టి ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల సాంబయ్య.



గంగారం తెలంగాణ సేన: తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ గంగారం మండల కమిటీ సమావేశం మండల శాఖ అధ్యక్షులు పెనుక వీరస్వామి అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల సాంబయ్య మాట్లాడుతూ ఫెడరేషన్ కార్యకర్త సంద్రా.ఉపేందర్ రావు ఎస్జిటి పులుసు వారి గుంపు, గంగారం మండలం, మహబూబాద్ జిల్లా గారు 26 .11 .2024న రోడ్డు యాక్సిడెంట్ లో మరణించిన విషయం విధితమే.మరణించిన దగ్గర నుండి నేటి వరకు టిపిటిఎఫ్ గంగారం ,కొత్తగూడా మండల శాఖలు మరియు మహబూబాబాద్ జిల్లా శాఖ వారి కుటుంబానికి అండగా ఉంటూ చనిపోయిన 20 రోజులలో ఫెడరేషన్ కార్యకర్తల వద్ద నుండి రూ: 1,50,000 వసూలు చేసి వారి కుటుంబానికి అందించామని, అదేవిధంగా అతను పని చేసిన నెల మీద 11 రోజులకు వేతనం ఇప్పించి, ప్రభుత్వ నిబంధనావలి ప్రకారం వారి కుటుంబానికి రావలసిన పెన్షన్, గ్రాడ్యుటి ఇప్పించామని, తెలిపారు. అదేవిధంగా వారి సతీమణికి కారుణ్య నియామకం కింద ఆఫీస్ సబార్డినేట్ ఉద్యోగం ఇప్పించడంలో గంగారం మండల శాఖ మరియు జిల్లా శాఖలు సంయుక్తంగా కృషి చేయనైనది. స్వతంత్రానికి పూర్వం నుండి ఫెడరేషన్ ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు, ఉపాధ్యాయుల సంక్షేమానికి కృషి చేస్తూ వస్తున్న సంస్థ అని, హక్కులు అనేటివి కొట్లాడి సాధించుకోవాలి కానీ బ్రతిమాలితే సాధ్యం కావని వారు తెలిపారు. వారి సతీమణికి ఉద్యోగం ఇప్పించుటలో సహకరించిన కోమట్ల గూడెం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు గారికి, గంగారం మండల విద్యాశాఖ అధికారిణి గారికి, సహకరించిన ఫెడరేషన్ కార్యకర్తలు అందరికీ ఉద్యమ నమస్కారాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగారం మండల ప్రధాన కార్యదర్శి అయిలబోయిన శ్రీకల గూడూరు మండల బాధ్యులు ఇక ఆదినారాయణ పాల్గొన్నారు.

# శాంతియుత వాతావరణంలో గణేష్ ఉత్సవాలు జరగాలి

### జిల్లా కలెక్టర్ , ఎస్పీ




**నిర్మల్ :ఆగష్టు 20:తెలంగాణ సేన న్యూస్.:** నిర్మల్ జిల్లాలో గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా, సోదరభావంతో నిర్వహించుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, జిల్లా ఎస్పీ జానకి షర్మిల పిలుపునిచ్చారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన గణేష్ ఉత్సవాల పై పీస్ కమిటీ సమావేశంలో జిల్లా ఎస్పీ జానకి షర్మిల తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. గణేష్ ఉత్సవాల నిర్వహణ పై హిందూ, ముస్లిం ప్రతినిధుల అభిప్రాయాలు, సూచనలు ఆమె స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గణేష్ ఉత్సవాలు సామాజిక సమైక్యతకు ప్రతీకగా నిలవాలని, ప్రతి ఒక్కరు స్నేహపూర్వకంగా జరుపుకోవాలని కోరారు. ప్రజల ఆచార సంప్రదాయాలకు భంగం కలగకుండా ఉత్సవాలు జరగాలని సూచించారు. ప్రతిష్ఠాపనలు, నిమజ్జనం సహా అన్ని కార్యక్రమాలు ప్రశాంత వాతావరణంలో ముగియాలని తెలిపారు. జిల్లా, డివిజన్ స్థాయిలో అధికారులు ప్రత్యేక సమావేశాలు నిర్వహించి సమగ్ర ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు. నిర్మల్, భైంసా, ఖానాపూర్ పట్టణాల్లో రూట్ల వారీగా బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతీ మండపం వద్ద సీసీ కెమెరాలు అమర్చాలని, శానిటేషన్ పనులు నిరంతరం కొనసాగాలని సూచించారు. కేబుల్ వైర్లు, విద్యుత్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని చెప్పారు. నిమజ్జనం జరిగే రూట్లలో అవసరమైన మరమ్మతులు చేపట్టాలని, రహదారులు సక్రమంగా ఉండేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బారికేడింగ్ ఏర్పాటు చేయాలని, అవసరమైన చోట్ల క్రేన్లను సిద్ధం చేయాలని సూచించారు. నిర్మల్, భైంసా, ఖానాపూర్ పట్టణాల్లో నిమజ్జన ప్రాంతాలను అధికారులు ముందుగానే పరిశీలించాలని, అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. రెవెన్యూ, పోలీస్, మున్సిపల్, పంచాయతీ, వైద్య ఆరోగ్య, విద్యుత్ తదితర విభాగాలు పరస్పర సమన్వయంతో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ, గణేష్ ఉత్సవాల సందర్భంగా శాంతిభద్రతల విషయంలో పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపడతారని తెలిపారు. ప్రతి మండపం వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, ప్రత్యేక బందోబస్తు ఉంటుందని స్పష్టం చేశారు. ఉత్సవాల సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు ముందస్తు చర్యలు తీసుకుంటారని చెప్పారు. ఉత్సవాలు మరింత సాఫీగా జరిగేలా ప్రజలందరూ పోలీసులకు సకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఏఎస్పీ అవినాష్ కుమార్, రాజేష్ మీనా, భైంసా సబ్ కలెక్టర్ సంకేత్ కుమార్, ఆర్డీఓ రత్న కళ్యాణి, భైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ అనంతరావు పటేల్, వివిధ శాఖల అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులు, ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మా... లేవమ్మా! ఈ వానరం ఆవేదన చూస్తే కన్నీళ్లు రావాల్సిందే



**గంగారం తెలంగాణ సేన :** తల్లి మీద బిడ్డ చూపించే మమత ఆ తల్లి దూరమైతే బిడ్డ పడే వేదన అది కేవలం మనుషుల్లోనే కాదు, మూగజీవులోను ఉందని నిరూపించిన మహబూబాబాద్ జిల్లా గంగారం మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో చోటు చేసుకుంది. తల్లి వానరం మృతి చెందడంతో దాన్ని లేపి ప్రయత్నం చేసింది. చిన్న వానరం అసలు తన తల్లి మరణించిన విషయం తెలుసో లేదా తెలియకనో కానీ తల్లి వానరాన్ని లేపే ప్రయత్నం మాత్రం... చిన్న వానరం చేసింది. ఈ ఫోటోలు చూసిన జనాలు కన్నీళ్లు పెట్టుకుంటున్నారు.

## కవ్వంపల్లి రాజేశం పార్టీవదేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన చైర్ పర్సన్

### జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం



**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిది** ఆగష్టు 20బీమానకొండూరు శాసనసభ్యులు, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సోదరుడు కవ్వంపల్లి రాజేశం మంగళవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందగా కరీంనగర్ జిల్లా కేంద్రం రాజీవ్ చౌక్ లోని వారి నివాసంలో బుధవారం రోజున జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం కవ్వంపల్లి రాజేశం పార్తివదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం అంత్యక్రియలలో పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు శాయంపేట సర్పంచ్ ఆకినపల్లి సుజాత భద్రయ్య కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ నాయకులు మహమ్మద్ సందాని తదితరులు పాల్గొన్నారు

## జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల సందర్శన





**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిది** ఆగష్టు 20బీస్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల హుజురాబాద్ నకు కరీంనగర్ జిల్లా అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకాడే గారు పరిశీలన నిమిత్తం వచ్చి, కళాశాలలో అమ్మ ఆదర్శ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న మైనర్ రిపేర్ వర్క్ లకు చెందిన పనులను పరిశీలించడం జరిగింది. కళాశాల విద్యార్థులకు సమావేశ మందిరము మరియు ఇతరత్రా పనులు గ్రిల్స్, మెట్లు, ఫ్యాన్లు, కరెంటు నకు సంబంధించినవి వివరాలను కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ వి ఆంజనేయరావు వివరించడం జరిగింది. విద్యార్థులకు మీటింగ్ హాల్ లేనందున ఆడిటోరియం ఆవశ్యకత వివరించారు. అనంతరం కళాశాల విద్యార్థిని విద్యార్థులకు స్టాఫ్ క్లబ్ ఆధ్వర్యంలో ఐడి కార్డ్స్ ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. విద్యార్థులు క్రమం తప్పకుండా కళాశాలకు వచ్చి పాఠాలు నేర్చుకొని ఉత్తీర్ణత శాతం పెంచాలని సూచించారు.కళాశాల ఆవరణలో మున్సిపల్ కమిషనర్ శ్రీ సమ్మయ్య గారి ఆధ్వర్యంలో కళాశాల ఆవరణలో పిచ్చి మొక్కలను,చెత్తా చెదారము లను తొలగించి సుమారు 250 మొక్కలు నాటడం జరిగింది.అడిషనల్ కలెక్టర్ మరియు మున్సిపల్ కమిషనర్ గారిని శాలువాతో కళాశాల ప్రిన్సిపాల్ గారు సన్మానించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వి ఆంజనేయరావు, లెక్చరర్లు కే సుగుణ, ప్రసాద్,జీ తులసీదాస్, కె.వి వాసుదేవరావు,కే మురళీమోహన్,జై విజేందర్ రెడ్డి,మల్లారెడ్డి, సుహాసిని లైబ్రేరియన్ రాజేశం,వెంకటరమణ,రాజేందర్ రహీముద్దీన్ పాల్గొన్నారు

# జవలా(కె) గ్రామ వాసికి డాక్టరేట్.



**తానూర్::ఆగష్టు 20:తెలంగాణ సేన న్యూస్.** :మండలంలోని జవలా(కె) గ్రామ వాసికి మంగళవారం హైదరాబాదులో డాక్టరేట్ లభించింది. గ్రామంలో అత్యంత బీద కుటుంబం అయిన జాజూల్వాడ్ రోహిదాస్ గంగబాయి దంపతుల కుమారుడు మాధవరావు మంగళవారం జరిగిన ఉస్మానియా యూనివర్సిటీ 84వ వార్షికోత్సవ సందర్భంగా "మంజుల్ భగత్ కె ఉపన్యాసో మే ఆధునిక సమాజ్ కే యథార్థ"అనే అంశంపై డా.సంగీత వ్యాస్, మార్గదర్శకత్వంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ,ఇస్రో చైర్మన్ డా. నారాయణన్ చేతుల మీదుగా పీహెచ్డి పట్టా అందుకున్నారు.అయన బడుగు బలహీన వర్గానికి చెందిన (రజక) కులంలో %ూష్ట.ణ% పట్టా పొందిన మొదటి మండల వ్యక్తి కావడం విశేషం,ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు,అధ్యాపకులు సహచారుల,మిత్రుల సహాయంతో విజయాన్ని సాధించడం జరిగిందని, ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పొందడం చాలా గర్వంగా ఉందని అన్నారు.ఈ సందర్భంగా అయనకు మిత్ర బృందాలు,గ్రామస్తులు అభినందించారు.

# గణేష్ ఉత్సవాలు సోదర భావంతో జరుపుకోవాలి.

## -ఆడిషినల్ ఎస్పీ అవినాష్ కుమార్.





**ముధోల్:ఆగష్టు 20:తెలంగాణ సేన న్యూస్.:** ముధోల్:ప్రతి ఒక్కరు కలిసి మెలసి ఉంటూ అన్ని మతాలకు చెందిన ప్రజలు శాంతియుత వాతావరణం లో పండుగలు జరుపుకుంటు మత సామరస్యానికి ప్రతీకగా నిలవాలని బైంసా అడిషినల్ ఎస్పీ అవినాష్ కుమార్ అన్నారు.మండల కేంద్రమైన ముధోల్ లోని జీ ఏం పంక్షన్ హాల్ లో బుధవారం నిర్వహించిన శాంతి కమిటి సమావేశంలో పాల్గొని మాట్లాడారు.ప్రతి మండపాల్లో నిర్వాహకులు పోలీసులు నిర్ణయించిన నియమాలను కచ్చితంగా పాటించాలని కోరారు. గణేష్ మండపాల నిర్వాహకులు నిమజ్జనం రోజు ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులకు సహకరించాలన్నారు. పరిమితికి మించి డీజె సౌండ్లను పెట్టరాదని హెచ్చరించారు. ఎలాంటి గొడవలకు తావులే కుండా శోభయాత్ర ప్రశాంతంగా జరుపుకోవాలని అన్నారు. పోలీసులు గణేష్ మండపాల నిర్వాహకులకు అందుబాటులో ఉంటామని అన్నారు. ఈ కార్యక్ర మంలో తాసిల్దార్ శ్రీలత,సిఐ మల్లేష్,ఎస్సై బిట్ల పెర్సిస్, సీనియర్ అసిస్టెంట్ నజీమ్ గ్రామపంచాయతీ ఈవో అన్వర్ అలీ, లైన్ మెన్,ఉత్సవ ఉత్సవ కమిటీ అధ్యక్షులు రోళ్ల రమేష్,ధర్మపురి సుదర్శన్,మాజీ సర్పంచ్ అనిల్, వీడిసి అధ్యక్షులు విట్టల్,దశరథ్, సీనియర్ నాయకులు కోరి పోతన్న, దేవోజీ భూమేష్,తాటేవర్ రమేష్, గడ్డం సుభాష్,మెత్రి సాయినాథ్,జాంబుల సాయిప్రసాద్, బాలాజీ,లవన్ భాస్కర్, సంతోష్ ఉత్సవ క మిటీ సభ్యులు,గణపతి మండపాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

---

# పసుపు, అల్లం రెండింటినీ కలిపి రోజూ తినండి.. అనేక లాభాలను పొందవచ్చు..!



పసుపు, అల్లం ఒకే జాతికి చెందినవి. వీటి కొమ్ములు (వేర్లు) ఒకే రకంగా ఉంటాయి. ఇవి %అస్త్రఅఎవతీఖఎఖవ% అనే జాతికి చెందిన వేరు మొక్కలు. ఇవి రెండూ దాదాపుగా ఒకే రకమైన ఔషధ గుణాలను కలిగి ఉంటాయి. వీటిని మనం వంటల్లో రోజూ వాడుతూనే ఉంటాం. అయితే ఈ రెండింటి కాంబినేషన్ ఎంతో శక్తివంతమైందని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. పసుపు, అల్లాన్ని కలిపి రోజూ తీసుకుంటే అనేక లాభాలు ఉంటాయని అంటున్నారు. ఈ మిశ్రమాన్ని తీసుకుంటే పలు అనారోగ్య సమస్యలను నయం చేసుకోవచ్చు. ఇందులో జింజరాల్‌తోపాటు కర్క్యుమిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇవి మనకు కలిగే వ్యాధులను నయం చేయడంలో ఎంతో సహాయం చేస్తాయి. అందువల్ల ఈ రెండింటి మిశ్రమాన్ని రోజూ తీసుకోవాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

**నొప్పులు, వాపులకు..**

పసుపు, అల్లం మిశ్రమాన్ని తీసుకోవడం వల్ల వాటిల్లో ఉండే యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు ఆర్థరైటిస్ సమస్యను తగ్గిస్తాయి. కీళ్ల నొప్పులు, వాపులు, మోకాళ్ల నొప్పులు ఉన్నవారు ఈ మిశ్రమాన్ని రోజూ తింటుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది. దీని వల్ల నొప్పులు, వాపులు తగ్గిపోతాయి. శరీరంలో అంతర్గతంగా ఉండే వాపులు సైతం తగ్గిపోతాయి. దీంతో డయాబెటిస్, గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు. ఈ మిశ్రమంలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. ఫ్రీ ర్యాడికల్స్ బారి నుంచి కణాలను రక్షిస్తాయి. కణాలకు జరిగే నష్టాన్ని నివారిస్తాయి. దీని వల్ల క్యాన్సర్లు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు.

**సీజనల్ వ్యాధులకు..**

ఈ మిశ్రమంలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి కనుక దీన్ని తింటే రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. ఈ మిశ్రమంలో సహజసిద్ధమైన యాంటీ మైక్రోబియల్ గుణాలు ఉంటాయి. ఇవి ఇన్‌ఫెక్షన్లను తగ్గిస్తాయి. సీజనల్ గా వచ్చే దగ్గు, జలుబు నుంచి ఉపశమనం లభించేలా చేస్తాయి. జ్వరం నుంచి కూడా త్వరగా కోలుకుంటారు. కనుక ఈ సీజన్‌లో ఈ మిశ్రమాన్ని మరిచిపోకుండా రోజూ తినాలి. దీన్ని తింటే జీర్ణ వ్యవస్థ సైతం ఆరోగ్యంగా ఉంటుంది. వికారం, కడుపు ఉబ్బరం, అజీర్తి వంటి సమస్యల నుంచి బయట పడవచ్చు. పైత్య రసం సరిగ్గా ఉత్పత్తి అవుతుంది. ఇది మనం తిన్న ఆహారాన్ని సరిగ్గా జీర్ణం అయ్యేలా చేస్తుంది. దీంతో ఆహారంలో ఉండే పోషకాలను శరీరం సరిగ్గా శోషించుకుంటుంది. దీని వల్ల పోషకాహార లోపం తలెత్తకుండా చూసుకోవచ్చు.

**గుండె ఆరోగ్యానికి..**

పసుపు, అల్లం మిశ్రమాన్ని తింటుంటే హృదయ సంబంధిత వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. దీన్ని తింటే బీపీ తగ్గుతుంది. కొలెస్ట్రాల్ స్థాయిలు నియంత్రణలో ఉంటాయి. రక్తనాళాల్లో కొవ్వు పేరుకుపోకుండా ఉంటుంది. దీంతో హార్ట్ ఎటాక్ రాకుండా అడ్డుకోవచ్చు. అధ్యయనాలు చెబుతున్న ప్రకారం పసుపు, అల్లం మిశ్రమంలో న్యూరో ప్రొటెక్టివ్ గుణాలు ఉంటాయి. అంటే ఈ మిశ్రమాన్ని తింటే మెదడు సైతం ఆరోగ్యంగా ఉంటుందన్నమాట. మెదడులో ఉండే వాపులు తగ్గిపోతాయి. వయస్సు మీద పడడం వల్ల వచ్చే మతిమరుపు సమస్య రాకుండా అడ్డుకోవచ్చు. ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరుగుతాయి. మెదడు యాక్టివ్‌గా మారి చురుగ్గా పనిచేస్తుంది. బద్ధకం పోతుంది. రోజూ చిన్న అల్లం ముక్కను కాస్త దంచి అందులో కొద్దిగా పసుపు కలిపి తినవచ్చు. లేదా నీటిలో ఈ రెండింటినీ వేసి మరిగించి ఆ నీళ్లను కూడా తాగవచ్చు. ఇలా పసుపు, అల్లం మిశ్రమం మనకు అనేక రకాల ప్రయోజనాలను అందిస్తుంది.

# దళిత బంధు పథకాన్ని అమలు చేయాలి

## మాజీ ఎంపీపీ బాలయ్య డిమాండ్ చేస్తున్నారు.



**తెలంగాణ సేన న్యూస్ /సంగారెడ్డి** జిల్లా అందోల్ నియోజకవర్గం జోగిపేటలో బుధవారం నాడు దళిత బంధు పథకాన్ని అందోల్ నియోజకవర్గం లో అమలు చేయాలని గ్రామాలలో సెలక్షన్ అయిన లబ్ధిదారులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ బాలయ్య మాట్లాడుతూ. అందోల్ ఎస్సీ నియోజకవర్గంలో 2023లో కేసీఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళిత బంధు పథకంలో సెలక్షన్ అయిన లబ్ధిదారులందరికి. పదిలక్షల రూపాయలు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. అట్లాగే కాంగ్రెస్ ప్రభుత్వం అంబేద్కర్ అభయాసం పేరుతో 12 లక్షల రూపాయలు ఇస్తానని మేనిఫెస్టోలో హామీ ఇచ్చింది. వాటిని కూడా అమలు చేయాలని ఆయన కోరారు.దళితుల అభ్యున్నతి కోసం కేసీఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళిత బంధు పథకాన్ని అమలు చేస్తే ఈ నియోజకవర్గంలో సంవత్సరానికి 1100 మంది దళితులు లక్షాధికారులు అవుతారని ఆయన అన్నారు. పెట్టుకైనా కాంగ్రెస్ ప్రభుత్వం దళితులకు ఇచ్చిన హామీని నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో నియోజకవర్గంలో సెలక్షన్ అయిన 1100 మంది దళిత బంధు లబ్ధిదారులతో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు.. దళిత సంఘాల నాయకులు పి. మొగులయ్య. నర్సింలు.మాజీ సర్పంచులు గోపాల్ .ప్రభాకర్ లింగం. శంకరయ్య. లబ్ధిదారు కృష్ణ. రమేష్. పరిపూర్ణ. మొగులయ్య.తదితరులు పాల్గొన్నారు..

# హక్కులకై కలబడడమే కాదు బాధ్యతలకు నిలబడతాం

## టి పి టి ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల సాంబయ్య.



**గంగారం తెలంగాణ సేన :** తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ గంగారం మండల కమిటీ సమావేశం మండల శాఖ అధ్యక్షులు పెనుక వీరస్వామి అధ్యక్షతన జరిగినది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల సాంబయ్య మాట్లాడుతూ ఫెడరేషన్ కార్యకర్త సంద్రా.ఉపేందర్ రావు ఎస్జిటి పులుసు వారి గుంపు, గంగారం మండలం, మహబూబాద్ జిల్లా గారు 26 .11 .2024న రోడ్డు యాక్సిడెంట్ లో మరణించిన విషయం విధితమే.మరణించిన దగ్గర నుండి నేటి వరకు టిపిటిఎఫ్ గంగారం ,కొత్తగూడా మండల శాఖలు మరియు మహబూబాబాద్ జిల్లా శాఖ వారి కుటుంబానికి అండగా ఉంటూ చనిపోయిన 20 రోజులలో ఫెడరేషన్ కార్యకర్తల వద్ద నుండి రూ: 1,50,000 వసూలు చేసి వారి కుటుంబానికి అందించామని, అదేవిధంగా అతను పని చేసిన నెల మీద 11 రోజులకు వేతనం ఇప్పించి, ప్రభుత్వ నిబంధనావలి ప్రకారం వారి కుటుంబానికి రావలసిన పెన్షన్, గ్రాడ్యుటి ఇప్పించామని, తెలిపారు. అదేవిధంగా వారి సతీమణికి కారుణ్య నియామకం కింద ఆఫీస్ సబార్డినేట్ ఉద్యోగం ఇప్పించడంలో గంగారం మండల శాఖ మరియు జిల్లా శాఖలు సంయుక్తంగా కృషి చేయనైనది. స్వతంత్రానికి పూర్వం నుండి ఫెడరేషన్ ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు, ఉపాధ్యాయుల సంక్షేమానికి కృషి చేస్తూ వస్తున్న సంస్థ అని, హక్కులు అనేటివి కొట్లాడి సాధించుకోవాలి కానీ బ్రతిమాలితే సాధ్యం కావని వారు తెలిపారు. వారి సతీమణికి ఉద్యోగం ఇప్పించుటలో సహకరించిన కోమట్ల గూడెం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు గారికి, గంగారం మండల విద్యాశాఖ అధికారిణి గారికి, సహకరించిన ఫెడరేషన్ కార్యకర్తలు అందరికీ ఉద్యమ నమస్కారాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గంగారం మండల ప్రధాన కార్యదర్శి అయిలబోయిన శ్రీకల గూడూరు మండల బాధ్యులు ఇక ఆదినారాయణ పాల్గొన్నారు.

# ఆదయ్య నగర్ లో ఉచిత వైద్య శిబిరం




**మోండా మార్కెట్, ఆగస్టు 20 :** జనహిత సేవా ట్రస్ట్, నైటింగేల్ సోషల్ వెల్ఫేర్ సొసైటీ, రెయిన్ బో హెూమ్స్, కిమ్స్ ఫౌండేషన్ ల సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. మోండా మార్కెట్ డివిజన్ లోని ఆదయ్య నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో జరిగిన శిబిరంలో కిమ్స్ ఆస్పత్రి డాక్టర్ లు 150 మందికి ఉచితంగా బీపీ, షుగర్ పరీక్షించి, ఆరోగ్య సలహాలను, మందులు కూడా అందజేశారు. భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో ప్రతి ఒక్కరికి రక్తంలో హిమోగ్లోబిన్ శాతం పరీక్షించి, రక్తహీనత ఉన్నవారికి ఐరన్ టాబ్లెట్లను అందజేశారు. ఈ శిబిరంలో పాఠశాల హెచ్ ఎం స్వరూప, జనహిత సేవా ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నర్సింహ మూర్తి, కోఆర్డినేటర్ నర్సింగ్ రావు, భారత్ వికాస్ పరిషత్ ప్రతినిధి లీలారాణి, బాలభారతీ, రెయిన్ బో హెూమ్స్ సిటీ మేనేజర్ క్రాంతి కిరణ్, నైటింగేల్ సంస్థ ప్రాజెక్ట్ ఇంచార్జి నమ్రత జైస్వాల్, ఉదయరాణి, హెూమ్ మేనేజర్ లక్ష్మీ, సిబ్బంది హారతి, లత, సిబిసి కోఆర్డినేటర్లు రాజు, నాగభూషణం, రామస్వామి, కిమ్స్ ఫౌండేషన్ కో ఆర్డినేటర్ జే.విక్రమ్, స్థానిక కాంగ్రెస్ నాయకుడు శివ కుమార్ పాల్గొన్నారు.

# తాత్కాలిక రోడ్లు పనులు



**ములుగు తెలంగాణ సేన :** నాడు ఇటీవలే కురిసిన భారీ వర్షాలకు మల్లంపల్లి బ్రిడ్జి వద్ద ఒక పక్కకు మట్టి కుంగి పొగ ముందు జాగ్రత్తగా బ్రిడ్జిని మరమత్తులు చేసి రవాణాను అంతరాయం కలగకుండా రాష్ట్ర మంత్రి వర్యులు దనసరి అనసూయ సీతక్క అధికారులను వెంటనే ఆదేశించి మరమ్మత్తు పనులు ప్రారంబించారు ఈ రోజు బ్రిడ్జి మీద రవాణాను ఎటువంటి ఇబ్బంది రాకుండా ఉండడానికి తారు రోడ్డు పోయడం జరుగుతుంది ఆ పనులను మంత్రి సీతక్క వారి ఆదేశాల మేరకు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ పర్యవేక్షించి ఎన్ హెచ్ అధికారులతో, ఎస్ సి డి ఇ కాంట్రాక్టర్ తో మాట్లాడి మరమ్మత్తు పనులు మరియు నూతన బ్రిడ్జి పనులు తొంగరగా చేయాలని సూచించారు లి ఈ రోజు సాయంత్రం 5,6 గంటలకు బ్రిడ్జి మీదుగా అన్ని రకాల వాహనాల రవాణాను అనుమతి ఉంటుందని అధికారులు చెప్పడం జరిగింది. వారితో పాటు ములుగు మాజీ ఎంపీటీసీ మావురపు తిరుపతి,జిల్లా నాయకులు లక్కీ,ములుగు పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అభినయ్ చారి,ప్రభు తదితరులు పాల్గొన్నారు

# ముధోల్ లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి

## బైంసా సబ్ కలెక్టర్ కు విన్నవించిన జమైతుల్ ఉలమా ప్రతినిధి బృందం



**ముధోల్ ఆగష్టు 20:తెలంగాణ సేన న్యూస్.** : ముధోల్:నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ లో నెలకొని ఉన్న పలు సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్ కు ముధోల్ జమైతుల్ ఉలమా ప్రతినిధి బృందం విన్నవించారు.బుధవారం భైంసా లోని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పలు సమస్యలను వివరించారు.ముఖ్యంగా ఎన్నో నెలలుగా ముధోల్ లో ఆధార్ కేంద్రం లేక ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజల సమస్యలను పరిగణలోకి తీసుకుని త్వరితగతిన ముధోల్ నియోజకవర్గ కేంద్రంలో అన్ని సేవలతో కూడిన ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. దీనికి గాను ఆయన స్పందించి త్వరలోనే ముధోల్ ప్రజల సమస్యల పరిష్కారానికి మార్గం చూపుతామని హామీనిచ్చారు. అనంతరం జమైతుల్ ఉలమా ప్రతినిధి బృందం సబ్ కలెక్టర్ ని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధి బృందం హాఫీజ్ అబ్దుల్ ఖవీ,మౌలానా ముఫ్తీ రయిస్,ఇమ్రాన్ ఖాన్,ఇజాజోద్దీన్,అబిద్ హుస్సేన్,మీర్జా యాసిన్, బెయిగ్ తదితరులు పాల్గొన్నారు.

# సామాన్యుల స్వరం

# స్వతంత్ర జర్నలిస్టు

## డిజిటల్ మీడియా కు చట్టబద్ధత చేయాలి

## ఇండిపెండెంట్ జర్నలిస్టుకు అక్రిడిటేషన్, సబ్సిడీ లోన్ ఇవ్వాలి

## హక్కుల సాధన కోసం త్వరలో భవిష్యత్ కార్యాచరణ

## జిల్లా అధ్యక్షులుగా ఎడమ శంకర్, ప్రధాన కార్యదర్శిగా బత్తిని అశోక్ ఎన్నిక

## కె రాజేంద్ర ప్రసాద్ డి ఎం జె యు రాష్ట్ర అధ్యక్షులు

**జనగాం:, తెలంగాణసేన :** డిజిటల్ మీడియా జర్నలిస్టుల హక్కుల సాధన కోసం ఐక్యంగా ముందుకు నడవాలని డిజిటల్ మీడియా జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కే రాజేంద్రప్రసాద్ పిలుపునిచ్చారు. జనగామలో నిర్వహించిన డిజిటల్ మీడియా జర్నలిస్టుల ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఒకప్పుడు ప్రధాన మీడియాలో పనిచేసిన జర్నలిస్టులు నేడు డిజిటల్



మీడియాలో ఉంటూ ఇండిపెండెంట్ జర్నలిస్టుగా పని చేస్తున్నారని తెలిపారు. స్వతంత్ర జర్నలిస్టు సామాన్యుల స్వరంగా ఉంటూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు వెలికితీస్తూ నిరంతరం జనహితం కోసం పనిచేస్తున్నారు. అలాంటి డిజిటల్ మీడియా జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. డిజిటల్ మీడియాకు చట్టబద్ధ చేయాలని, ప్రతి ఇండిపెండెంట్ జర్నలిస్టుకు అక్రిడేషన్ కార్డుతో పాటు, సబ్సిడీ రుణం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. త్వరలోనే ప్రజాభవన్ లో కలిసి డిజిటల్ మీడియా సమస్యలను పరిష్కరించాలంటూ ప్రభుత్వానికి రిప్రజెంటేషన్ ఇస్తామని, ఆకుల సాధనలో భాగంగా త్వరలోనే భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు. సోషల్ మీడియాను రాజకీయ పార్టీల నాయకులు తమ స్వార్థం కోసం వాడుకుంటూ నిజాయితీగా ప్రజల కోసం పనిచేస్తున్న జర్నలిస్టులను అనవసరంగా టార్గెట్ చేస్తున్నారని మండిపడ్డారు. జర్నలిస్టుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం రాజేంద్రప్రసాద్ సమక్షంలో బైరబోయిన వెంకన్నను రాష్ట్ర ఉపాధ్యక్షులుగా, డి ఏం జేయు జనగామ జిల్లా అధ్యక్షులుగా ఎడమ శంకర్, ఉపాధ్యక్షులుగా మొగిలిపాక రవి, ప్రధాన కార్యదర్శిగా బత్తిని అశోక్ ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు యుగంధర్ తలసిలా, సీనియర్ జర్నలిస్టు సాధం రాజయ్య, షాన్ పాషా,తదితరులు పాల్గొన్నారు.

# బనకచర్లపై కమిటీకి పేర్లు పంపండి

**తెలంగాణ, ఏపీకి కేంద్రం లేఖ**

**నాడు రాష్ట్రాలు పేర్లు పంపితేనే ఏర్పాటు**

**చేస్తామని ప్రకటన , నేడు తెలంగాణపై ఒత్తిడి**



బనకచర్లతోపాటు ఏపీ, తెలంగాణ మధ్య జల వివాదాల పరిష్కారానికి ఏర్పాటు చేయనున్న కమిటీలో ఉండే సభ్యుల పేర్లు పంపాలని కేంద్రం ఇరు రాష్ట్రాలకు లేఖ రాసిం ది. నాడేమో రాష్ట్రాలు పేర్లను పంపితేనే తాము ఒక కమిటీ వేస్తామని చెప్పిన కేంద్రం నేడు ఏపీ ఒత్తిడితో మాట మార్చింది. త్వరగా పేర్లు పంపాలని కోరుతూ తెలంగాణపై ఒత్తిడి పెంచింది. ఏపీ ప్రభుత్వం గోదావరి నుంచి 200 టీఎంసీల నీటిని కొల్లగొట్టేందుకు అక్రమంగా పోలవరం-బనకచర్ల లింక్ ప్రాజెక్టును చేపట్టిన విషయం తెలిసిందే. ఏపీ అనుమతుల్లేకుండా, ట్రిబ్యునల్ అవార్డుకు విరుద్ధంగా బనకచర్ల ప్రాజెక్టును చేపడుతున్నా రేవంత్‌రెడ్డి సరారు కిమ్మనడం లేదు. పైగా బనకచర్ల ప్రాజెక్టుపై ఏపీ సీఎం చంద్రబాబుతో చర్చలకు సిద్ధమని ప్రకటించారు.దీంతో కేంద్ర జల్‌శక్తిశాఖ గత నెలలో ఢిల్లీలో ఇరు రాష్ట్రాల సీఎంలతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటుచేసింది. కేంద్ర జల్‌శక్తిశాఖ మంత్రి సీఆర్ పాటిల్ నేతృత్వంలో కొనసాగిన ఆ భేటీలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఏపీ సీఎం బాబుతో భేటీ అయ్యారు. ఆ భేటీలో బనకచర్ల ప్రాజెక్టుపై చర్చ జరగలేదని రేవంత్‌రెడ్డి వెల్లడించగా, అందుకు భిన్నంగా ఏపీ మంత్రి రామానాయుడు మాత్రం చర్చ జరిగిందని చెప్పారు. జల వివాదాల పరిషారానికి ఉన్నతాధికారుల స్థాయిలో ఒక కమిటీని ఏర్పాటుచేయాలని ఆ భేటీలో నిర్ణయించారు. ఈ సందర్భంగానే ఇరు రాష్ట్రాలు ఐదుగురు చొప్పున అధికారుల పేర్లను ప్రతిపాదించాలని, ఆ తరువాత కేంద్ర జల్‌శక్తి శాఖ నుంచి ఇద్దరు అధికారులతో కమిటీ వేస్తామని కేంద్రం కూడా ఈ సమావేశంలోనే వెల్లడించింది. గత భేటీలో ఇరు రాష్ట్రాల జల వివాదాల్లో తాము జోక్యం చేసుకోబోమని కేంద్ర జల్‌శక్తి శాఖ స్పష్టంచేసింది.రు రాష్ట్రాలు తరువాతనే తమ తరపున అధికారులను నిర్ణయించి కమిటీని ఏర్పాటు చేస్తామని వెల్లడించింది. కానీ నేడు కేంద్రం అందుకు భిన్నంగా కమిటీ ఏర్పాటుకు పేర్లను పంపాలని హుకూం జారీ చేస్తున్నది. బనకచర్ల సహా రెండు రాష్ట్రాల మధ్య ఉన్న నదీజలాల వివాదాలపై ఏర్పాటు చేస్తామన్న కమిటీపై త్వరగా నిర్ణయం తీసుకోవాలని తొందరపెడుతున్నది. ఈ మేరకు ఈ నెల 12నే రెండు రాష్ట్రాల ఇరిగేషన్‌శాఖ ముఖ్య కార్యదర్శులకు కేంద్ర జల్‌శక్తి శాఖ జాయింట్ సెక్రటరీ ప్రదీప్‌కుమార్ అగర్వాల్ వేర్వేరుగా లేఖలు రాసినట్టు విశ్వసనీయ సమాచారం.కేంద్రంలోని బీజేపీ సరారు ఏపీకి దన్నుగా నిలుస్తున్నది. నాడు తాము జోక్యం చేసుకోబోమని చెప్పి, నేడు అందుకు భిన్నంగా పేర్లను పంపాలని లేఖ రాసింది. ఏపీ సరారు ఇప్పటికే బనకచర్లతోపాటు, జల వివాదాల పరిషారం కోసం ఏర్పాటుచేసే కమిటీకి అధికారుల పేర్లను ఖరారు చేసింది. ఐదుగురు అధికారులతో కాకుండా ముగ్గురితో కమిటీ వేయాలని నిర్ణయించింది. ఇటీవలనే ఢిల్లీలో ప్రత్యేకంగా కేంద్ర జల్‌శక్తిశాఖ మంత్రి సీఆర్ పాటిల్‌ను ఏపీ నేతలు మరోసారి కలిసి కమిటీ ఏర్పాటుకు చొరవ చూపాలని కోరారు. ఏపీ ఒత్తిడితోనే తాజాగా కేంద్రం తెలంగాణకు లేఖ రాసినట్టు స్పష్టమవుతున్నది

# పోలవరం కాఫర్‌డ్యామ్‌కు భారీగానే డ్యామేజ్.. తాజాగా వెలుగుచూసిన ఫొటోలు



జాతీయ ప్రాజెక్టు పోలవరం డ్యామ్‌కు సంబంధించిన అప్పర్ కాఫర్ డ్యామ్ భారీగా దెబ్బతిన్నట్టు తెలుస్తున్నది. ఇప్పటివరకు కొద్దిమేరనే డ్యామేజీ అయ్యిందని అధికారులు చెప్తున్నా క్షేత్రస్థాయిలోమాత్రం భారీగానే నష్టం జరిగినట్టు సమాచారం. జాతీయ ప్రాజెక్టు పోలవరం డ్యామ్‌కు సంబంధించిన అప్పర్ కాఫర్ డ్యామ్ భారీగా దెబ్బతిన్నట్టు తెలుస్తున్నది. ఇప్పటివరకు కొద్దిమేరనే డ్యామేజీ అయ్యిందని అధికారులు చెప్తున్నా క్షేత్రస్థాయిలోమాత్రం భారీగానే నష్టం జరిగినట్టు సమాచారం. అందుకు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. పోలవరం డ్యామ్ నిర్మాణ ప్రణాళికలో భాగంగా తొలుత గోదావరి ప్రవాహాన్ని మళ్లించేందుకు ఎగువన, దిగువ కాఫర్ డ్యామ్‌లను నిర్మించాల్సి ఉన్నది. ఆ తర్వాత ప్రధాన డ్యామ్, డయాఫ్రం వాల్ నిర్మించాల్సి ఉంటుంది. అందులో భాగంగా తొలుత 2.1 కిమీ పొడవు, 31 మీటర్ల ఎత్తుతో ఎగువ కాఫర్ డ్యామ్ నిర్మించాలని ప్రణాళికలు సిద్ధం చేశారు.తర్వాత దానిని 41.5 మీటర్ల ఎత్తుకు పెంచారు. కాగా అప్పర్ కాఫర్ డ్యామ్ నిర్మాణ పనుల్లో నాణ్యత లోపించింది. తాజాగా అది పలు చోట్ల దెబ్బతిన్నది. తొలుత 10 అడుగుల వెడల్పు, 8 అడుగులలోతునకాఫ ర్‌డా ్యమ్ బండ్ దెబ్బతిన్నట్టు స్థానికఅధికారులు వెల్ల డించారు. కానీ అంతకంటే ఎక్కువస్థాయిలోనే నష్టం వాటిల్లినట్టు తెలుస్తున్నది. అప్పర్ కాఫర్ డ్యామేజీకి సంబంధించిసోషల్ మీడి యాలో చక్కర్లు కొడుతున్న ఫొటోలనుపరిశీలిస్తే అధి కారులుచెప్తున్నది అవా స్తవమనిస్పష్టమవు తున్న ది.అయినాఅధికారులు నోరు మెదపడం లేదు. 2022లోనూ వరదలతో పలుచోట్ల కాఫర్‌డ్యామ్ దెబ్బతిన్నది. తాజాగా గతంలో దెబ్బతిన్న ప్రాంతంలోనే ప్రస్తుతం కాఫర్ డ్యామ్ దెబ్బతినడం గమనార్హం. కాళేశ్వరం ప్రాజెక్టులో చిన్నపాటి సాంకేతిక

# తక్షణమే ఆ పోస్టులను భర్తీ చేయాలి.. అధికారులకు మంత్రి సంధ్యారాణి ఆదేశం




నంద్యాల జిల్లాలో అమలవుతున్న మహిళా, శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ కార్యక్రమాలపై మంత్రి గుమ్మిడి సంధ్యారాణి మంగళవారంసమీక్షనిర్వహించారు. ఐసీడీఎస్‌లో ఖాళీగా ఉన్నవీటిని తక్షణమే భర్తీ చేయాలని మంత్రి ఆదేశించారు. నంద్యాల జిల్లాలో అమలవుతున్న మహిళా, శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ కార్యక్రమాలపై మంత్రి గుమ్మిడి సంధ్యారాణి మంగళవారం సమీక్ష నిర్వహించారు. జిల్లాలో ఆరు ఐసీడీఎస్ ప్రాజెక్టుల పరిధిలో 1,663 అంగన్‌వాడీ కేంద్రాలు పని చేస్తున్నాయి. ఇందులో 1,620 ప్రధాన, 43 మినీ అంగన్‌వాడీలు ఉన్నాయి. రెండు వర్కర్స్, రెండు మినీ వర్కర్స్, రెండు వర్కర్లు, 40 హెల్పర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, వీటిని తక్షణమే భర్తీ చేయాలని మంత్రి ఆదేశించారు. బాలసంజీవని పోషణ పథకాలు విజయవంతంగా అమలవుతున్నాయన్నారు. గర్భిణులు, బాలింతలు, ఆరు నెలల నుంచి ఆరేళ్ల పిల్లలకు ఉచితంగా గుడ్లు, పాలు, మల్టిగ్రేన్ పిండి తదితర పోషకాహారం అందిస్తున్నట్లు తెలిపారు. పథకాల ద్వారా లక్షలాది మంది లబ్ధిపొందుతున్నారన్నారు.గత ఆరో నెలల్లో పిల్లల్లో పోషక లోపాలు తగ్గాయని మంత్రి పేర్కొన్నారు. అంగన్‌వాడీ వర్కర్లు, ఆరోగ్య సిబ్బందిని అభినందించారు. జిల్లాలోని 101 సాక్షం అంగన్వాడీల్లో ఆధునిక సదుపాయాలు ఏర్పాటు చేశారు. 2024లో ఏర్పడిన శిశు సంరక్షణ యూనిట్ ద్వారా ఈ ఏడాది 157 మంది పిల్లలు రక్షించారు. బాల్య వివాహాలు, పోస్కో బాల కార్మికత కేసుల్లో చర్యలు తీసుకున్నామని వివరించారు. సఖీ వన్ స్టాప్ సెంటర్ ద్వారా బాధిత మహిళలకు న్యాయ, వైద్య, కౌన్సెలింగ్ సేవలు అందిస్తున్నామన్నారు. త్వరలో సొంత భవన నిర్మాణం ప్రారంభమవుతుందని.. మహిళలు, పిల్లల సంక్షేమమే ప్రభుత్వ ప్రాధాన్యతని, ఆధునిక వసతులతో అంగన్‌వాడీలను అభివృద్ధి చేస్తున్నామన్నారు. మహిళల రక్షణకు, సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి పని చేస్తుందన్నారు. సమావేశంలో కలెక్టర్ రాజకుమారి గణియా, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు

# ఏపీ మంత్రి అచ్చెన్నాయుడి ఓఎస్డీ వేధింపులు.. సీఎస్‌కు లేఖ రాసి సెలవులపై వెళ్లిపోయిన అధికారి





ఏపీ వ్యవసాయ శాఖ మంత్రి కింజారపు అచ్చెన్నాయుడు వేధింపులు తట్టుకోలేక ఆగ్రోస్ ఎండీ జీఎం రాజమోహన్ సెలవులపై వెళ్లిపోయారు. ఈ మేరకు ఏపీ ఆగ్రో ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వీడీ, ఎండీకి ఆయన లేఖ రాశారు. ఇదే లేఖను ఏపీ సీఎస్ విజయానంద్‌కు కూడా పంపించారు. ఏపీ వ్యవసాయ శాఖ మంత్రి కింజారపు అచ్చెన్నాయుడు వేధింపులు తట్టుకోలేక ఆగ్రోస్ ఎండీ జీఎం రాజమోహన్ సెలవులపై వెళ్లిపోయారు. ఈ మేరకు ఏపీ ఆగ్రో ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌వీడీ, ఎండీకి ఆయన లేఖ రాశారు. ఇదే లేఖను ఏపీ సీఎస్ విజయానంద్‌కు కూడా పంపించారు. ఒత్తిళ్లు, పరోక్ష వేధింపులు తాళలేక, గౌరవం కాపాడుకునేందుకు దీర్ఘకాలిక సెలవులు తీసుకోవాల్సి వస్తుందని ఆ లేఖలో పేర్కొన్నారు.తాను 1992 నుంచి ఏపీఎస్ఐడీసీలో సేవలందిస్తున్నానని.. ప్రస్తుతం జనరల్ మేనేజర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నానని రాజమోహన్ తెలిపారు. ఇటీవల ఓ ఔట్ సోర్సింగ్ ఉద్యోగి అవకతవకలకు పాల్పడటం గుర్తించానని పేర్కొన్నారు. నిబంధనల ప్రకారం ఆ ఉద్యోగిని బదిలీ చేసి, షోకాజ్ నోటీసులు ఇచ్చానని చెప్పారు. దీంతో వ్యవసాయ శాఖ మంత్రిత్వ శాఖ ఓఎస్డీ పిలిపించి, ఆ ఉద్యోగి తరలింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారని చెప్పారు. పేషీతో పాటు వ్యవసాయ యంత్ర పరికరాల తయారీదారులతో మధ్యవర్తిత్వం చేయాలని ఒత్తిడి తీసుకొచ్చారని వెల్లడించారు. ఇది తన అధికారిక బాధ్యతలు, నైతిక విలువలకు విరుద్ధమని భావించి దానికి ఒప్పుకోలేదని తెలిపారు.తమ అవినీతికి సహకరించనని చెప్పినందుకు తనను మంత్రి అచ్చెన్నాయుడు నెల్లూరుకు బదిలీ చేయించారని తెలిపారు. ఇక తన స్థానంలో ఒక జూనియర్ అధికారిని నియమించేందుకు ప్రయత్నించారని తెలిపారు. కానీ అతను ఆ పోస్టుకు అర్హుడి కాదని.. అతనిపై పెండింగ్ కేసులు కూడా చాలానే ఉన్నాయని వివరించారు. ఈ అన్యాయాన్ని గుర్తించిన వీసీ, ఎండీ బదిలీకి నిరాకరించి తన ట్రాన్స్‌ఫర్‌ను ఆమోదించలేదని తెలిపారు. అయినప్పటికీ తనపై పరోక్ష వేధింపులు ఆగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే నా ఆత్మగౌరవాన్ని కాపాడుకునేందుకు తప్పనిసరిగా దీర్ఘకాల సెలవులు తీసుకోవాల్సి వచ్చిందని తెలిపారు. రాజకీయ, ఇతర ఒత్తిళ్లకు లొంగకుండా ఎల్లప్పుడూ కార్పొరేషన్ ప్రయోజనాలకే కట్టుబడి పనిచేశానని.. తన సర్వీసులో ఆఫీసు సమగ్రతకు భంగం కలిగించే ఏ నిర్ణయానికి తలొగ్గలేదని స్పష్టం చేశారు

## సాఫ్ట్ కాపీ చూపించినా జీరో టికెట్ ఇవ్వాల్సిందే.. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై ఏపీ సర్కార్ కీలక నిర్ణయం



ఏపీలో పంద్రాగస్టు నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సదుపాయాన్ని కల్పిస్తున్నారు. స్త్రీ శక్తి పేరుతో అమలు చేస్తున్న ఈ పథకంలోని లోటుపాట్లపై తాజాగా ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. ఏపీలో పంద్రాగస్టు నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సదుపాయాన్ని కల్పిస్తున్నారు. స్త్రీ శక్తి పేరుతో అమలు చేస్తున్న ఈ పథకంలోని లోటుపాట్లపై తాజాగా ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఘాట్ రోడ్లలో కూడా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాలని ఆదేశించారు. గుర్తింపు కార్డు ఒరిజినల్ లేకపోతే సాఫ్ట్ కాపీ చూపించినా ఉచిత ప్రయాణానికి అనుమతించాలని తెలిపారు. ధ్రువీకరణ కోసం జిరాక్స్‌తో పాటు మొబైల్ డిజిలాకర్‌లోని సాఫ్ట్ కాపీని కూడా అనుమతించాలని ఆదేశించారు.స్త్రీ శక్తి ఉచిత బస్సు పథకానికి మహిళల నుంచి అద్భుతమైన రెస్పాన్స్ వస్తుందని ఈ సమీక్షలో అధికారులు తెలిపారు. సోమవారం ఒక్కరోజే 18 లక్షల మంది ఉచిత ప్రయాణం చేశారని పేర్కొన్నారు. జీరో ఫేర్ టికెట్ల ద్వారా మహిళలకు రూ.7 కోట్లకు పైగా ఆదా అయ్యిందని అధికారులు చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. ఈ క్రమంలోనే గుర్తింపు కార్డుగా సాఫ్ట్ కాపీ చూపినా ఉచిత ప్రయాణానికి అనుమతించాలని అధికారులను చంద్రబాబు ఆదేశించారు. అలాగే స్త్రీ శక్తి పథకం వర్తించే బస్సు సర్వీసులను మహిళలు సులభంగా గుర్తించేలా బస్సు లోపల, బయట బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు

# ఆరుద్ర నక్షత్రం.. శ్రీశైలంలో నేత్రపర్వంగా స్వర్ణ రథోత్సవం..



ఆరుద్ర నక్షత్రం సందర్భంగా శ్రీశైలం భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయంలో స్వర్ణ రథోత్సవం వైభవంగా నిర్వహించారు. వర్షం నేపథ్యంలో ఆలయం ఎదుటన గంగాధర మండపం చుట్టూ ఉత్సవం నిర్వహించారు. ఆరుద్ర నక్షత్రం సందర్భంగా శ్రీశైలం భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయంలో స్వర్ణ రథోత్సవం వైభవంగా నిర్వహించారు. వర్షం నేపథ్యంలో ఆలయం ఎదుటన గంగాధర మండపం చుట్టూ ఉత్సవం నిర్వహించారు. ఆరుద్రోత్సవంలో భాగంగా మంగళవారం వేకువజామున స్వామివారికి మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, అన్నాభిషేకం, విశేషపూజలు నిర్వహించారు. అనంతరం స్వర్ణరథోత్సవం కనుల పండువగా నిర్వహించారు. స్వర్ణరథోత్సవానికి ముందు అర్చకస్వాములు లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ సంకల్పాన్ని పఠించారు. ఆ తర్వాత రథంపై కొలువుదీరిన శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషపూజలు చేశారు. ఆ తర్వాత రథత్సవం జరిపించారు. సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా రథోత్సవంలో పలు కళా బృందాల కోలాటం, డోలు వాయిద్యం మొదలైన జానపద కళారూపాలను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఈవో ఎం శ్రీనివాసరావుతో పాటు ఆలయ ఏఈవో ఎం హరిదాస్, అర్చకులు, పండితులు, భక్తులు పాల్గొన్నారు

# శ్రీవారి మెట్టు మార్గంలో అత్యుత్సాహం.. వైసీపీ విద్యార్థి విభాగం నాయకుడిని ఈడ్చుకొచ్చిన పోలీసులు



తిరుమల శ్రీవారి మెట్టు మార్గంలో పోలీసులు అత్యుత్సాహం చూపించారు. ఏపీ లిక్కర్ స్కాం కేసులో అరెస్టయి రాజమండ్రి సెంట్రల్ జైలులో రిమాండ్‌లో ఉన్న ఎంపీ మిథున్ రెడ్డికి బెయిల్ రావాలని ప్రార్థిస్తూ వైసీపీ విద్యార్థి విభాగం నాయకులు కాలినడకన శ్రీవారి దర్శనానికి బయల్దేరారు. ఈ క్రమంలో వారిని పోలీసులు అడ్డుకున్నారు.తిరుమల శ్రీవారి మెట్టు మార్గంలో పోలీసులు అత్యుత్సాహం చూపించారు. ఏపీ లిక్కర్ స్కాం కేసులో అరెస్టయి రాజమండ్రి సెంట్రల్ జైలులో రిమాండ్‌లో ఉన్న ఎంపీ మిథున్ రెడ్డికి బెయిల్ రావాలని ప్రార్థిస్తూ వైసీపీ విద్యార్థి విభాగం నాయకులు కాలినడకన శ్రీవారి దర్శనానికి బయల్దేరారు. ఈ క్రమంలో వారిని పోలీసులు అడ్డుకున్నారు.రాష్ట్ర వైసీపీ ప్రచార కమిటీ అధ్యక్షుడు హరిప్రసాద్ రెడ్డితో పాటు మరికొందరు వైసీపీ నాయకులు పీలేరు నుంచి పాదయాత్ర చేస్తూ తిరుపతికి వచ్చారు. శ్రీవారి మెట్టు మార్గంలో కొండపైకి బయల్దేరారు. ఈ క్రమంలో చంద్రగిరి పోలీసులు వారిని అడ్డుకున్నారు. విద్యార్థులు అని కూడా చూడకుండా వారిని మెట్లపై ఈడ్చుకుంటూ కిందకు తీసుకొచ్చారు. అనంతరం చంద్రగిరి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. టీటీడీ అధికారులు అనుమతి ఇస్తేనే మెట్ల మార్గంలో పంపిస్తామంటూ పోలీసులు తెలిపారు. కాగా, శ్రీవారి దర్శనానికి వెళ్తుంటే అడ్డుకోవడం దారుణమని వైసీపీ విమర్శించింది. శ్రీవారి సన్నిధిలోనూ మీ రాజకీయాలేంటి చంద్రబాబూ అని ప్రశ్నించింది

# ఏపీలోని మరో రైల్వే స్టేషన్‌లోనూ ఆగనున్న వందేభారత్.. ఆ జిల్లావాసులకు పండుగే!



ఏపీలోని మరో రైల్వే స్టేషన్‌లో కూడా వందేభారత్ రైలు ఆగనుంది. కాచిగూడనుంచి యశ్వంత్‌పూర్ మధ్య నడిచే వందే భారత్ రైలును ఇకపై నందమూరి బాలకృష్ణ ప్రాతినిథ్యం వహిస్తున్న హిందూపురంలో కూడా ఆపాలని రైల్వే అధికారులు నిర్ణయించారు. ఏపీలోని మరో రైల్వే స్టేషన్‌లో కూడా వందేభారత్ రైలు ఆగనుంది. కాచిగూడ నుంచి యశ్వంత్‌పూర్ మధ్య నడిచే వందే భారత్ రైలును ఇకపై నందమూరి బాలకృష్ణ ప్రాతినిథ్యం వహిస్తున్న హిందూపురంలో కూడా ఆపాలని రైల్వే అధికారులు నిర్ణయించారు. ఈ విషయాన్ని హిందూపురం ఎంపీ బీకే పార్థసారథి తెలిపారు.కాచిగూడ-యశ్వంత్‌పూర్ మధ్య నడిచే వందేభారత్ రైలును హిందూపురంలో ఆపాలని ఎప్పట్నుంచో ప్రజలు కోరుకుంటున్నారు. దీంతో ఈ విషయాన్ని ఎంపీ పార్థసారథి పలుమార్లు రైల్వే శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. హిందూపురంలో వందేభారత్ రైలును ఆపాలను విజ్ఞప్తి చేశారు. ఈ క్రమంలో సానుకూలంగా స్పందించిన రైల్వే శాఖ అధికారులు.. హిందూపురంలో వందేభారత్ రైలును ఆపేందుకు అంగీకరించారు. దీనికి సంబంధించిన ఆర్డర్ కాపీని ఎంపీ బీకే పార్థసారథి ఫేస్‌బుక్‌లో పంచుకున్నారు. ప్రస్తుతానికి అనుమతి మాత్రమే వచ్చిందని.. ఎప్పట్నుంచి రైలును ఆపుతారనేది త్వరలోనే తెలియజేస్తామని చెప్పారు.కాచిగూడ- యశ్వంత్‌పూర్ వందేభారత్ రైలు ప్రస్తుతం మహబూబ్‌నగర్, కర్నూలు సిటీ, అనంతపురం, ధర్మవరం స్టేషన్లలో ఆగుతుంది. రైల్వే శాఖ నిర్ణయంతో ఇకపై హిందూపురంలో కూడా వందేభారత్ ఆగనుంది

# భద్రాచలం దగ్గర గోదావరి ఉధృతి.. మొదటి ప్రమాద హెచ్చరిక జారీ



భద్రాచలం దగ్గర గోదావరి ఉగ్రరూపం దాల్చింది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో పాటు ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరద నీటితో గోదావరి నది ఉధృతంగా ప్రవహిస్తోంది. దీంతో గోదావరి నీటిమట్టం 43 అడుగులకు చేరింది. భద్రాచలం దగ్గర గోదావరి ఉగ్రరూపం దాల్చింది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో పాటు ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరద నీటితో గోదావరి నది ఉధృతంగా ప్రవహిస్తోంది. దీంతో గోదావరి నీటిమట్టం 43 అడుగులకు చేరింది.గోదావరి వద్ద ప్రవాహం భారీగా ఉంది.చేశారు. ఈ క్రమంలో నదిలో స్నానాలు ఆచరించే భక్తులు ఎవరూ కూడా లోపలకు వెళ్లొద్దని సూచించారు. మరోవైపు పర్ణశాల వద్ద నార చీరల ప్రాంతం, సీతమ్మ విగ్రహం వరద నీటిలో మునిగాయి.మరోవైపు తుంగభద్ర ప్రాజెక్టు 26 గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. ఇన్‌ఫ్లో 1,28,453 కాగా, ఔట్‌ఫ్లో 1,30,715 క్యూసెక్కులుగా ఉంది

# బంగారం కాదు.. కానీ కిలో కోటి రూపాయలు




విలువైన వస్తువు అనగానే బంగారం, ప్లాటినం, డైమండ్లు, వెండి తదితరాలు గుర్తుకొస్తాయి. బంగారం, డైమండ్లను మించి ఖరీదు చేసే చెట్టు ఒకటి ఉంది అదేంటో తెలుసా? ఖరీదైన చెట్టు అనగానే చందనమో, ఎర్రచందనం అనుకునేరు.. వాటికంటే ఎంతో విలువైన కలప గురించి తెలుసుకుందాం పదండి.పుత్తడి రేటు ఆకాశాన్నంటి అందనంత దూరంలో ఊరిస్తోంది. అలాంటి కోవలోదే ఇది కూడా చాలా ఖరీదైన అరుదైన కలప. పేరు అగర్‌వుడ్. ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన కలపలలో ఒకటి. దీన్నేఅగర్వుడ్, అలోస్వుడ్ లేదా ఈగిల్వుడ్ అని కూడా పిలుస్తారు. ప్రపంచవ్యాప్తంగా పెర్ఫ్యూమ్ పరిశ్రమలో బాగా ప్రాచుర్యం పొందింది. కానీ సహజంగా దీని తయారీ ప్రక్రియకు 15-20 సంవత్సరాలు పడుతుంది. కాబట్టి ఈ కలప చాలా అరుదైనదీ, ఖరీదైనదిగా పేరుగాంచింది. ఇది ఆసియాలోని అక్విలేరియా చెట్ల నుండి వస్తుంది. ఈ చెట్లు ఫంగస్ బారిన పడినప్పుడు రెసిన్ (జిగురు లాంటి పదార్థం)ను ఉత్పత్తి చేస్తాయి. ఇలా సేకరించిన నూనెను లగ్జరీ పెర్ఫ్యూమ్‌లలో ఉపయోగిస్తారు. దీనికి అనేక ఔషధ ఉపయోగాలు కూడా మెండుగా ఉన్నాయని చెబుతారు. దీని ధర కిలోకు రూ. కోటి రూపాయలకు మాటే. ఒక గ్రాము ధర లక్ష రూపాయలు పలుకుతుంది.హిమాలయాల నుండి ఆగ్నేయాసియాలోని పాపువా న్యూ గినియా వరకు విస్తరించి ఉన్న భౌగోళిక ప్రాంతంలో కనిపిస్తాయి. ఈ ఆక్విలారియా చెట్లు చాలా వేగంగా పెరుగుతాయి. ఈ చెట్టులోని రెసిన్ ఒక శిలీంధ్ర సంక్రమణ ద్వారా ఏర్పడుతుంది. ఈ ప్రక్రియకు అంటే రెసిన్ నిర్మాణం చాలా నెమ్మదిగా ఉంటుంది. సుమారు 10 నుండి 20 సంవత్సరాలు పడుతుంది. ఇవి చాలా సాధారణంగా కనిపిస్తాయి. కానీ అవి ఒక నిర్దిష్ట రకమైన ఫంగస్ ద్వారా సంక్రమించినప్పుడు, అవి తమను తాము రక్షించుకోవడానికి ముదురు, సువాసనగల రెసిన్‌ను ఉత్పత్తి చేస్తాయి. కాలక్రమేణా, ఈ రెసిన్ కలపగుండా వ్యాపించి, దానిని అగర్‌వుడ్‌గా మారుస్తుంది. మరో విషయం ఏమిటంటే ఇది ప్రతి చెట్టుకు జరగదు. చాలా తక్కువ చెట్లలో మాత్రమే ఇలా జరుగుతుంది.

అగర్వుడ్ దాని సువాసనకు మాత్రమే ప్రసిద్ధి చెందలేదు. సాంస్కృతిక ,ఆధ్యాత్మిక విలువ కూడా ఉంది. శతాబ్దాలుగా, ఆసియా , మధ్యప్రాచ్యం అంతటా ప్రజలు దీనిని దేవాలయాలు, పుణ్యక్షేత్రాలు ,ఇళ్లలో ఉపయోగిస్తున్నారు. దీని సువాసన గాలిని శుభ్రపరుస్తుందని, మనస్సుకు విశ్రాంతి నిస్తుందని, ధ్యానం లేదా ప్రార్థనకు సహాయపడుతుందని నమ్ముతారు. ఒత్తిడి, నిద్రలేమి, జీర్ణ సమస్యలకు చికిత్స చేయడానికి ఆయుర్వేదంలో కూడా ఉపయోగిస్తారు. అరబ్ దేశాలలో, వివాహాలు, మతపరమైన ఆచారాలు, రాజవంశాల సంప్రదాయంలో దీని పెర్ఫ్యూమ్ విస్తృతంగా ఉపయోగిస్తారు. భారతదేశం, మలేషియా, థాయిలాండ్, లావోస్ , ఇండోనేషియాలో అగర్వుడ్ చాలా అరుదుగా కనిపిస్తుంది. అందుకే దాని పరిరక్షణ ఒక పెద్ద సవాలు అనడంలో సందేహం లేదు. చెట్లను చట్టవిరుద్ధంగా నరికివేయడం వలన, ఈ చెట్లు పతనం అంచున ఉన్నాయి. దీని కారణంగా, ప్రభుత్వం , పర్యావరణ సంస్థలు దీన్ని రక్షించేందుకు ప్రత్యేక ప్రచారాలను అమలు చేస్తున్నాయి.

# 20 ఏళ్లకే దేశానికి అధ్యక్షుడు..! కట్‌చేస్తే..






నిండా 25 ఏళ్లు లేవు కానీ ఓ దేశానికి అధ్యక్షుడిగా పాలిస్తున్నాడు . అది కూడా స్వయం ప్రకటిత దేశం. ఆ దేశానికి స్వంతంగా జెండా, కేబినేట్, స్వంత కరెన్సీ కూడా ఉంది. ఇదంతా ఎక్కడ..? అంత చిన్న వయసులోనే అధ్యకుడైన ఆ టీనేజర్ ఎవరు అంటే..?..స్వయం ప్రకటిత దేశానికి అధ్యుడిగా ఉన్న ఆ వ్యక్తి డేనియల్ జాక్సన్. బ్రిటన్‌కి చెందినవాడు, ఆస్ట్రేలియా మూలాలు ఉన్న వ్యక్తి. ఆ దేశం పేరు ఫ్రీ రిపబ్లిక్ ఆఫ్ వెర్డిస్ అత్యంత ఆసక్తికర విషయం ఏంటంటే 18 ఏళ్ల వయసులోనే సొంతంగా ఓ దేశాన్ని క్రియేట్ చేసి తానే అధ్యక్షుడిగా ఉండాలని కలలు కనేవాడట. అలా క్రొయేషియా, సెర్బియా దేశాల మధ్య ఉన్న వివాదాస్పద భూమిని తన రాజ్యంగా ఎంచుకుని స్వయం ప్రకటిత దేశంగా మార్చాడు. వృత్తి రీత్యా డిజిటల్ డిజైనర్, గేమింగ్ ఫ్లాట్‌ఫామ్ రోబ్లాక్స్‌లో వర్చువల్ ప్రపంచాన్ని సృష్టించి వేతనం పొందేవాడు. అలాంటి ఈ వ్యక్తి ఈ వెర్రీ ఆలోచనతో మే 30, 2019న ఆ రెండు దేశాల మధ్య ఉండే వెర్రిస్ అనే ఈ వివాదాస్పద భూమిని స్వతంత్ర రిపబ్లిక్ దేశంగా ప్రకటించాడు. డానుబే నది ఒడ్డున దాదాపు 125 ఏకరాల్లో ఈ దేశం ఉంది. ఈ దేశానికి స్వంత జెండా, కేబినేట్, స్వంత కరెన్సీతో సహా సుమారు 400 మంది రిజిస్టర్ పౌరులు కూడా ఉండటం విశేషం. ఈ చిన్న దేశాన్ని స్థానికంగా 'పాకెట్ త్రీ' అని కూడా పిలుస్తారు.

**ఊహాకందని విధంగా నిర్బంధం, బహిష్కరణ..**

హాయిగా అధ్యక్షుడి సాగిపోతున్న డేనియల్‌కి అక్టోబర్ 2023లో క్రొయేషియా దేశం నుంచి ఊహించని షాక్ తగిలింది. ఆ చిన్న దేశంలోని ఉంటున్న కొందరు స్థిరనివాసులను, ఆ దేశ అధ్యక్షుడిగా చెప్పుకునే డేనియల్‌ని క్రోయేషియా పోలీసులు అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు. ఆ తర్వాత అతడిని దేశం నుంచి బహిష్కరించారు. ఇంత జరిగినా డేనియల్ తన చిన్న దేశాన్ని రిమోట్‌గా నడుపుతూనే ఉన్నాడు. క్రొయేషియా తనను జాతీయ భద్రతకు ముప్పు అని చెప్పి.. బహిష్కరించారని చెబుతున్నాడు డేనియల్. అంతేగాదు తాను ఏదోలా క్రోయేషియా దేశంతో శాంతియుతంగా ఒప్పందం చేసుకుని..ఈ చిన్న దేశాన్ని అధికారికంగా ప్రకటించేలా చేస్తానని నమ్మకంగా చెబుతున్నాడు. ఆ చర్చలు సఫలమై తన దేశం అధికారికంగా ప్రకటించబడిన వెంటనే తాను అధికారం నుంచి తప్పుకుంటానని కూడా అంటున్నాడు. తానొక సాధారణ పౌరుడిగానే ఉంటానని చెబుతున్నాడు. అదీగాక ఇది తాను సృష్టించిన దేశమే కాబట్టి దీన్ని చూసి గర్విస్తుంటానని, తనకు అదే చాలని గొప్పగా చెబుతున్నాడు డేనియల్.

**ఈ చిన్న దేశంలో పౌరసత్వం కోసం..**

ఇక డేనియల్ సృష్టించిన ఈ దేశానికి పౌరుడిగా మారాలంటే..వైద్యం లేదా పోలీసింగ్ అనుభవం వంటి నైపుణ్యాలు ఉంటే చాలట.దెబ్బకు సులభంగా ఆ దేశ పౌరసత్వం లభించేస్తుందట.అలాగే తమ దేశానికి చేరుకోవడానికి ఏకైక మార్గం క్రొయేషియా నగరం ఒసిజెక్ నుంచి పడవ మార్గం ద్వారా చేరుకోవాలట.

# చరిత్ర సృష్టించిన సామాన్యుడు




రాజ్యాధికారం గురించి సామాన్యుడు ఆలోచించడానికి సాహసించని రోజులలో ఏకంగా గోల్కొండ రాజ్యాన్ని ఏలిన సామాన్యుడు పాపన్న. గౌడ కులంలో పుట్టి 12 మందితో సైన్యాన్ని ప్రారంభించి 12వేలకు సైనిక శక్తిని పెంచి పాలన చేపట్టాడని మన జానపద కథలు చెబుతున్నాయి. మొగల్ ఆస్థానంలో పనిచేసిన ఖాఫీ ఖాన్ రచించిన 'ముంతఖబ్ %-% అల్ లుబాబ్' పాపన్నను ప్రస్తావించింది. పాపన్న గురించి జేఏ బోయల్ 'దిఇండియన్ యాంటీ క్వెరీ' 1874 జనవరి సంచికలో 'తెలుగు బల్లాడ్ పొయెట్రీ' అనే శీర్షికతో పాపన్న గురించి రాశాడు. లండన్‌లోని 'విక్టోరియా అండ్ ఆల్బర్ట్ మ్యూజియం'లో పాపన్న చిత్రపటం ఉంది. కొంపల్లి వెంకట్ గౌడ్... పాపన్నపై చేసిన పరిశోధన ప్రకారం లండన్‌లోని విక్టోరియా అండ్ ఆల్బర్ట్ మ్యూజియంలో ఉన్న పాపన్న చిత్రపటాన్ని ఆయన సమకాలిక చిత్రకారుడు జగదీష్ మిట్టల్ వేశాడు.పాపన్న అసలు పేరు నాశగోని పాపన్న గౌడ్. ప్రస్తుత సిద్దిపేట జిల్లా దూల్ మిట్టలో ఉన్న రాతి శాసనం ప్రకారం పాపన్న 1650 ఆగస్టు 18న సర్వమ్మకు జన్మించాడు. ఆయన పుట్టిన ఊరు ప్రస్తుత జనగామ జిల్లాలో రఘునాథపల్లి మండలంలోని ఖిలాషాపూర్. కులవృత్తి కల్లు గీతను విరమించి చిన్న సైన్యాన్ని ఏర్పరచుకొని మొదట తాటికొండ చుట్టు పక్కల గ్రామాలలో ధనవంతులను, భూస్వాములను కొల్లగొట్టాడు. ఆ తర్వాత తన చర్యలను హుస్నాబాద్, జనగాం, షాపురం చుట్టుపక్కలకు విస్త రించాడు. కౌలాస్ జమిందారు దగ్గర పనికి కుదిరి ఆ కోట చుట్టుపక్కలా ధనవంతులను దోచుకుని సైన్యాన్ని వృద్ధి చేసుకున్నాడు. సర్వాయిపేట కోటను నిర్మించి స్వతంత్రాన్ని ప్రకటించుకొని విజయయాత్ర ప్రారంభించాడు. హుస్నాబాద్, తాటికొండ, షాపురం వంటి చోట్లా కోటలు నిర్మించాడు. చివరికి 1709లో గోల్కొండ సింహాసనాన్ని అధిష్ఠించాడని అంటారు. అయితే చివరికి మొగల్ సైన్యం చేతికి చిక్కి ఆత్మహత్య చేసుకున్నాడని ప్రచారంలో ఉన్న కథలు చెబుతున్నాయి.

# ట్రంప్ సుంకాలకు..బ్రష్ దెబ్బ..!



అమెరికా – చైనా సుంకాల యుద్ధం ఇప్పుడు టాయిలెట్‌కి చేరింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ముఖంతో తయారు చేసిన పసుపు కుచ్చు టాయిలెట్ బ్రష్ చైనాలో వైరల్‌గా మారింది. ఈ బ్రష్ కుచ్చు అచ్చం ట్రంప్ జుట్టు మాదిరిగానే ఉంటుంది. చైనా ఉత్పత్తులపై అమెరికా విధించిన భారీ సుంకాలకు ప్రతీకారంగా చైనీయులు 'యివు కౌంటర్‌టాక్' అంటూ ఇలా టాయిలెట్ బ్రష్‌లతో వ్యంగ్యంగా బదులిస్తున్నారు.వీటిని మార్కెట్‌లో రూ.160 నుంచి రూ.220 వరకు విక్రయిస్తున్నారు. ట్రంప్ మీద చైనా ప్రజల కోపతాపాలు పెరిగినట్లుగానే, ప్రస్తుతం వీటికి గిరాకీ భారీగా పెరిగింది. చాలా స్టోర్స్‌లలో వీటికి 'ఔటాఫ్ స్టాక్' బోర్డులు పెట్టేస్తున్నారు. అంతేకాదు, సోషల్ మీడియాలోనూ 'బ్రష్ ట్రంప్' హ్యాష్ టాగ్ ట్రెండ్ అవుతోంది.మరెంతోమంది ఈ ట్రంప్ బ్రష్‌లను ఉపయోగించి, వివిధ ఫన్నీ మీమ్స్, కామెంట్లతో సోషల్ మీడియాను ఊపేస్తున్నారు. ఏదీ ఏమైనా, మొత్తానికి చిన్నదైనా ఈ టాయిలెట్ బ్రష్ విసిరిన పొలిటికల్ పంచ్ భారీగానే ఉంది కదూ!

# లాస్ట్ మీల్ అంటే ఇదేనేమో..! పగోడికి కూడా ఇలాంటి అనుభవం వద్దు



చక్కగా ఫుడ్‌ని ఆస్వాదించి ఎలా ఉందో చెప్పే ఫీల్ భలే ఉంటుంది. మన ఇంట్లో మనం చెప్పేస్తాం. గానీ బయట రెస్టారెంట్లో టేస్ట్ చూసి చెప్పే సోషల్‌మీడియా ఔత్సాహికులను చూస్తే..ఆహా ఈ పేరుతో భలే అన్ని వంటకాలు రుచి చూస్తేస్తున్నారుగా అనిపిస్తుంది కదూ..!. అలానే ఇద్దరు ఫుడ్ బ్లాగర్‌లు ఒక రెస్టారెంట్లో ఫుడ్‌ని రుచి చూసి రివ్యూ ఇచ్చేలోపు చావు పరిచయమైంది. పాపం ఆ ఇద్దరు బాబోయ్ ఇలాంటి అనుభవం ఎవ్వరికి వద్దు అని దండం పెట్టేస్తున్నారు.ఏం జరిగిందంటే..హుస్టన్‌కి చెందిన ఇన్‌ఫ్లుయెన్సర్ నినా శాంటియాగో, తన తోటి కంటెంట్ క్రియేటర్ పాట్రిక్ బాలివుడ్‌తో కలిసి ఒక రెస్టారెంట్‌కి వచ్చారు. అక్కడ ఫుడ్ రివ్యూ ఇచ్చే ఒక వీడియోని రికార్డు చేస్తున్నారు ఇద్దరు. అందులో భాగంగా ఆ రెస్టారెంట్‌లోని శాండ్‌విచ్ శాంపిల్‌ని టేస్ట్ చేసి రేట్ ఇవ్వబోయే సమయానికి ఊహించని హఠాత్పరిణామం చోటు చేసుకుంది.సరిగ్గా అదే సమయానికి ఓ ఎస్‌యూవీ కారు రెస్టారెంట్‌లోకి దూసుకొచ్చి వారి ఫుడ్ టేబుల్‌ని స్ట్రాంగ్‌గా ఢీ కొట్టింది. ఆ షాకింగ్ ఘటనకు శాంటియోగా కిందపడిపోగా, మరొకరు నిలదొక్కుకుని అక్కడ నుంచి నెమ్మదిగా వెళ్లిపోయారు. చెప్పాలంటే త్రుటిలో పెను ప్రమాదం తప్పింది ఆ ఫుడ్ బ్లాగర్లకి. అందుకు సంబంధించిన వీడియోని నెట్టింట షేర్ చేస్తూ..ఆ ఘటనలో తమకు ఎలాంటి గాయాలు అయ్యాయో కూడా పోస్ట్‌లో వివరించారు.ఇదేదో పగ, కోపంతో చేసినట్లుగా అనిపించింది. చెప్పాలంటే అదే మాకు చివరి భోజనం ఏమో అనిపించేలా చావుని పరిచయం చేశారు. కానీ దేవుడి దయ వల్ల ఆ భయానక ఆపద నుంచి సునాయాసంగా బయటపడ్డాం అని చెబుతున్నారు ఆ ఫుడ్ బ్లాగర్లు.

# కుంభకర్ణుడిని తలదన్నేలా.. ఆమె ఏకంగా 32 ఏళ్లు నిద్రపోయింది!

కుంభకర్ణుడిని తలదన్నేలా నిద్రపోయింది ఈ అమ్మాయి. అ?న్నేళ్లు నిద్ర అని ఆశ్చర్యపోకండి. ఆమెను మేల్కొలిపేందుకు ఎలక్ట్రిక్ షాక్, అగ్నితో కాల్చడం, సూదితో గుచ్చడం వంటి ప్రయత్రాలు కూడా ఉన్నాయట. అయినా ఆ ఆమ్మాయి లేవలేదు. పైగా 32 ఏళ్లు తర్వాత మేల్కొని నాటి సంగతులన్నీ వివరంగా చెప్పి ఆశ్చర్యపరిచింది. ఆమె స్టోరీ శాస్త్రవేత్తలకే ఓ పట్టాన అంతుపట్టని మిస్టరీలా అనిపించిందట. పోనీ ఏదైనా నిద్రకు సంబంధించిన జబ్బుగా నిర్ధారిద్దాం అనుకున్నా..దాన్ని కూడా మించిపోయేలా ఏకంగా మూడు దశాబ్దాల నిద్ర అని అంతా విస్తుపోతూ తలలు పట్టుకున్నారు. ఈ వింత ఘటన ఎక్కడ జరిగిందంటే..ఈ ఘటన బాలిస్టిక్ ద్వీపం స్వీడిష్‌లోని ఓక్నోలో చోటుచేసుకుంది. ఇది 19వ శతాబ్దంలో రియల్‌గా జరిగిన ఘటన. దాని గురించి ఇప్పటికీ కథకథలుగా చెప్పుకుంటారట. మనం కథల్లో వింటుంటాం స్లీపింగ్ బ్యూటీ అంటూ అన్నేళ్లు నిద్రపోయిందట అని..కానీ ఇది రియల్ స్లీపింగ్ బ్యూటీ స్టోరీ. ఆ అమ్మాయి పేరు ఓల్సన్. ఆమె అక్టోబర్ 29, 1861న జన్మించింది. ఆమె తండ్రి మత్స్యకారుడు, తల్లి గృహిణి.ఆమెకు ఇద్దరు సోదరులు కూడా ఉన్నారు. ఇంటి పరిస్థితి అంతమాత్రమే కావడంతో ఆమెను పాఠశాలకు పంపించేవారు కాదు. అయితే ఓల్సన్‌కు చదువంటే మహా ఇష్టం కావడంతో అతికష్టంపై పంపించేవారు తల్లిదండ్రులు. అలా 14 ఏళ్ల వరకు క్రైస్తవ పాఠశాలలో చదువు కొనసాగించింది. ఫిబ్రవరి 18, 1876న శీతాకాలంలో ఎప్పటిలానే స్కూల్‌కి తిరిగి వస్తుంది.. అయితే తొందరగా వెళ్లాలన్న ఆత్రుతలో గడకట్టుకుపోయిన నదిని దాటే ప్రయత్నం చేసింది.ఆ క్రమంలో జారిపడి తలకు గట్టిగా గాయలయ్యాయి. అలానే ఇంటకి చేరుకుంది. అయితే పేదరికం కారణంగా తల్లిదండ్రులు ఆమెను వైద్యులకు చూపించలేకపోతారు. విశ్రాంతి తీసుకుంటే అదే సర్దుకుంటుందేలే అనుకున్నారు తల్లిదండ్రులు. అలా ఆ రోజు పడుకుంది ఇక లేవనే లేదు. అయితే ఆమె తల్లి మాత్రం కూతుర్ని కంటికిరెప్పలా కాచుకునేది. ఏ రోజుకైనా లేగుస్తుందని ఆశగా అలానే చూసుకునేది.రియల్ స్లీపింగ్ బ్యూటీ అంటూ ఆమె కథ ఆ గ్రామమంతా దావనంలా వ్యాపించింది. చాలామంది ఆమెను చూసేందుకు వచ్చేవారు కూడా. అంతేగాదు ఆమెను ఎలాగైనా నిద్ర నుంచి లేపాలని..సూదులతో గుచ్చడం, కరెంట్‌షాక్, కాల్చడం వంటివి ఎన్నో



చేశారు. మొదట్లో వైద్యులు కోమా, హిస్టీరియా వంటివేమో అనుకున్నారు గానీ..వైద్య పరీక్షల్లో అవేమి కాదని తేలింది. దాంతో వాళ్లు కూడా చిక్కిత్స అందించలేమని చేతులెత్తేశారు.అలా ఓల్సన్ మూడు దశాబ్దలుగా గదిలో నిద్రపోతూనే ఉంది. ఆమె తల్లి 1904 మరణించింది. అప్పటి వరకు ఓల్సన్ బాధ్యతను ఆమెనే దగ్గరుండి చూసుకుంది. ఆ తర్వాత తండ్రి ఒక పనిమనిషిని నియమించి ఆమె బాధ్యతలను దగ్గరుండి చూసుకున్నాడు. అయితే పనిమనిషి ఆహారం అదృశ్యమైపోతుందంటూ ఫిర్యాదు చేస్తుండేది. నిజానికి ఓల్సన్ నిద్రలోనే ఉన్నా..వాస్తవిక జీవితాన్ని దగ్గరగా గమినిస్తున్నట్టుగా ఉండేది ఆమె తీరు. ఆమె సోదరుడు మరణించిన సమయంలో కూడా ఏడుస్తున్నట్లు మూలుగు వినిపించిందట. ఆమె తన కలకు, వాస్తవికతకు దగ్గరగా ఉన్నట్లు చుట్టూ ఉన్నవారికి అనిపించేదట.

**సరిగ్గా 32 ఏ?ళ్ల తర్వాత మేల్కొలుపు..**

అలా గాఢ నిద్రలోనే ఉండిపోయిన ఓల్సన్ 1908లో అప్పుడే నిద్రలోంచి మేల్కొన్నట్లుగా మేల్కొంది. ఒక పెద్ద ఏడుపు శబ్దం రావడంతో పనిమనిషి గదిలోకి రాగా ఓల్సన్ మేల్కొని ఏడుస్తూ కనపించింది. 14 సంవత్సరాల ప్రాయంలో పడుకున్న ఆమె మళ్లీ తిరిగి 46 ఏళ్ల వయసుకి మేల్కొంది. అత్యంత బలహీనంగా అయోమయంగా కుటుంబసభ్యులందర్నీ చూసింది.తన సోదరులను గుర్తించలేకపోయింది. అత్యంత దిగ్భ్రాంతి కలిగించే విషయం ఏంటంటే..1876 ఫిబ్రవరిలో జరిగిన ప్రతి సంఘటన ఆమెకు స్పష్టంగా గుర్తుంది. ఆ తర్వాత సంత్సరాల గురించి ఆమెకు తెలియదు. ఓల్సన్ స్టోరీ విలేకరులనూ, వైద్యులనూ ఆకర్షించడమే కాదు అత్యంత వింతగా అనిపించింది. ఆమె శరీరం అంతగా వృద్ధాప్యం చెందలేదు కూడా. శారీరకంగా ఆరోగ్యంగా తెలివిగానే ఉంది. అయితే కాంతికి బహిర్గతం కావడంలో ఇబ్బంది పడింది.కొందరు వైద్యులు ఆమెకు జరిగిన మానసిక గాయం వల్ల ఇలా గాఢ నిద్రలోకి చేరుకుందని, తల్లి నిరంతర పర్యవేక్షణ ఫలితంగా మెరుగపడిందని అన్నారు. శాస్త్రవేత్తలకు కూడా ఆమె స్టోరీ అంతుచిక్కని మిస్టరీలా తోచింది. ఎందుకంటే ఆమె నిద్రను స్లీపింగ్ బ్యూటీ సింగ్రోమ్‌గా నిర్ధారిద్దాం అనుకున్నా..ఓల్సన్ కేసు అందుకు విరుద్ధం. ఎందుకుంటే అంత సుదీర్ఘ నిద్ర ఈ వ్యాధి లక్షణం కాదు.టీనేజ్ వయసులో పడుకుని మధ్య వయసులో మేల్కోన్న ఈ అమ్మాయి కథ నేటికి అక్కడొక మిస్టరీ, ఆసక్తిని రేకెత్తించే కథ. ఓల్సన్ 1950 88 ఏళ్ల వయసులో మరణించిందట. అయితే ఇంతవరకు ఆమె అంత సుదీర్ఘ నిద్రలోకి ఎందుకు జారుకుందనేది ఎవ్వరూ నిర్ధారించలేకపోయారట.

## చిన్న కార్లు చౌక చిన్న కార్ల







ధరలు మరింత తగ్గనున్నాయి. కార్లపై జీఎస్టీని 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గించేయోచనలో కేంద్ర ప్రభుత్వం ఉండటమే ఇందుకు కారణమని హెచ్ఎస్బీసీ తాజాగా విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. చిన్న కార్ల ధరలు మరింత తగ్గనున్నాయి. కార్లపై జీఎస్టీని 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గించేయోచనలో కేంద్ర ప్రభుత్వం ఉండటమే ఇందుకు కారణమని హెచ్ఎస్బీసీ తాజాగా విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. ఈ నిర్ణయంతో చిన్నకార్లతోపాటు పలు కార్ల ధరలు 8 శాతం వరకు తగ్గనున్నాయని పేర్కొంది. ప్రస్తుతం ప్యాసింజర్ వాహనాలపై 28 శాతంతోపాటు అదనంగా సెస్‌ను విధిస్తున్నారు.ఈ జీఎస్టీ తగ్గించడంతో చిన్న కార్ల ధరలు 8 శాతం వరకు తగ్గనుండగా, లగ్జరీ కార్లు 3-5 శాతం వరకు తగ్గే అవకాశం ఉన్నదని పేర్కొంది. దీంతో కేంద్ర ప్రభుత్వం 4-5 బిలియన్ డాలర్ల ఆదాయం కోల్పోనున్నది

## దిగొస్తున్న పుత్తడి బంగారం మరింత దిగొచ్చింది



. అంతర్జాతీయ మార్కెట్లో డిమాండ్ పడిపోవడంతో దేశీయంగా ధరలు దిగొస్తున్నాయి. ఢిల్లీలో తులం రూ.500 తగ్గి రూ.1,00,420గా నమోదైంది. బంగారం మరింత దిగొచ్చింది. అంతర్జాతీయ మార్కెట్లో డిమాండ్ పడిపోవడంతో దేశీయంగా ధరలు దిగొస్తున్నాయి. ఢిల్లీలో తులం రూ.500 తగ్గి రూ.1,00,420గా నమోదైంది. అలాగే 99.5 శాతం స్వచ్ఛత కలిగిన పదిగ్రాముల ధర కూడా రూ.450 తగ్గి రూ.1,00,050 గా నమోదైంది. అమెరికా-ఉక్రెయిన్ దేశాల అధినేతల మధ్య చర్చలు జరుగుతుండటం వల్లనే పసిడి ధరలు దిగొచ్చాయని బులియన్ విశ్లేషకులు వెల్లడించారు.వెండి ధరలు బాగా తగ్గాయి. పారిశ్రామిక వర్గాలు, నాణేల తయారీదారుల నుంచి డిమాండ్ పడిపోవడంతో కిలో రూ. 1,000 తగ్గి రూ.1.14 లక్షలుగా నమోదైంది. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ గోల్డ్ ధర 3,337.92 డాలర్లు, వెండి 38.09 డాలర్ల వద్ద ట్రేడవుతున్నది.

## సింగరేణి బంగారు అడుగు

కీలక మైనింగ్ రంగంలో ప్రవేశించాలని తహతహలాడుతున్న సింగరేణి సంస్థ తొలి అడుగేసింది. కర్ణాటకలో గల దేవదుర్గ్‌లోని బంగారం, రాగి గనుల అన్వేషణకు లైసెన్స్ పొందింది. కర్ణాటకలో బంగారు, రాగి గనుల అన్వేషణకు లైసెన్స్ కీలక మైనింగ్ రంగంలో ప్రవేశించాలని తహతహలాడుతున్న సింగరేణి సంస్థ తొలి అడుగేసింది. కర్ణాటకలో గల దేవదుర్గ్‌లోని బంగారం, రాగి గనుల అన్వేషణకు లైసెన్స్ పొందింది. కేంద్ర గనుల మంత్రిత్వశాఖ నిర్వహించిన ఆన్‌లైన్ వేలంలో 37.71% రాయల్టీని కోట్‌చేయడం ద్వారా సంస్థ ఎల్-1 బిడ్డర్‌గా నిలిచినట్టు కంపెనీ సీఎండీ ఎన్ బలరాం తెలిపారు. దీంతో క్రిటికల్ మైనింగ్ రంగంలో ఖనిజాన్వేషణకు శ్రీకారంచుట్టినట్టు అయిందన్నారు.రానున్న ఐదేండ్లల్లో ఈ రెండు గనుల్లో అన్వేషణను పూర్తి చేసి, అనంతరం నివేదికను కేంద్రానికి సమర్పిస్తామని చెప్పారు. ఇందుకోసం రూ. 90 కోట్ల వ్యయం అవుతుండగా, దీంట్లో రూ.20 కోట్లు కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ రూపంలో చెల్లిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సింగరేణి సంస్థను అభినందించారుద

## మొబైల్స్‌పై జీఎస్టీ 5 శాతమే వేయాలి..



కేంద్ర ప్రభుత్వానికి ఐసీఈఏ విజ్ఞప్తి మొబైల్ ఫోన్లు, వాటి విడిభాగాలపై వస్తు, సేవల పన్ను (జీఎస్టీ)ను 5 శాతానికి తగ్గించాలని భారతీయ సెల్యులార్ అండ్ ఎలక్ట్రానిక్స్ అసోసియేషన్ (ఐసీఈఏ) మంగళవారం కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. మొబైల్ ఫోన్లు, వాటి విడిభాగాలపై వస్తు, సేవల పన్ను (జీఎస్టీ)ను 5 శాతానికి తగ్గించాలని భారతీయ సెల్యులార్ అండ్ ఎలక్ట్రానిక్స్ అసోసియేషన్ (ఐసీఈఏ) మంగళవారం కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ప్రస్తుతం 18 శాతం పడుతుండగా.. ఇది చాలా భారంగా ఉందని పేర్కొన్నది. జీఎస్టీ స్లాబుల సంఖ్యను 4 నుంచి 2కు తగ్గించేందుకు మోదీ సర్కారు కసరత్తు చేస్తున్న నేపథ్యంలో ఐసీఈఏ పై విధంగా కోరుతున్నది. కాగా, ప్రస్తుతం రోజువారీ వినియోగ ఉత్పత్తులపై 5 శాతం, స్టాండర్డ్ గూడ్స్‌పై 12 శాతం, ఎలక్ట్రానిక్స్-సర్వీసెస్‌పై 18 శాతం, లగ్జరీ-హానికర ఉత్పత్తులపై 28 శాతం జీఎస్టీ పడుతున్నది. అయితే వీటిలో 12, 28 శాతం రేట్లను తొలగించి.. 5, 18 శాతం రేట్లకే జీఎస్టీ విధానాన్ని పరిమితం చేయాలని భావిస్తున్నారు.12 శాతం స్లాబులోని 99 శాతం గూడ్స్‌ను 5 శాతంలోకి, 28 శాతం స్లాబులోని 90 శాతం గూడ్స్‌ను 18 శాతంలోకి మార్చనున్నట్టు తెలుస్తున్నది. అయితే 5, 18 శాతం స్లాబుల్లో ఇప్పుడున్న వస్తూత్పత్తులపై పన్ను భారం ఇకపైనా అలాగే ఉంటుందని సమాచారం. దీంతో మొబైల్ ఫోన్లపై పన్నును తగ్గించాలని, దాన్ని 5 శాతం స్లాబులోకి మార్చాలని ఐసీఈఏ కోరుతున్నది. నేటి డిజిటల్ యుగంలో విద్య, ఆరోగ్య సంరక్షణ, ఆర్థిక సేవలు, పాలనాపరమైన అంశాల్లో మొబైల్ ఫోన్ నిత్యవసర వస్తువుగా మారిందని, పన్ను భారాన్ని తగ్గించాలని ఐసీఈఏ చైర్మన్ పంకజ్ మహిం ద్రు అంటున్నారు. కాగా, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నేతృత్వంలో వచ్చే నెల జీఎస్టీ కౌన్సిల్ భేటీలో ఇది తేలనున్నది

# సబ్సిడీల కోసమే పరిశ్రమలు వెనక్కి సబ్సిడీల కోసం సెమీకండక్టర్ పరిశ్రమలు



సహజంగానే గుజరాత్‌కు తరలిపోతున్నాయని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. సబ్సిడీల కోసం సెమీకండక్టర్ పరిశ్రమలు సహజంగానే గుజరాత్‌కు తరలిపోతున్నాయని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. గుజరాత్ మనకన్నా ఎక్కువ సబ్సిడీలు ఇస్తున్నదని, దీనికితోడు అక్కడ పరిశ్రమ పెడితేనే కేంద్రం నుంచి రాయితీలు వస్తాయనే ప్రచారం ఉందని ఆయన పేర్కొన్నారు. కేన్స్ సెమీకండక్టర్ పరిశ్రమకు తాము రూ. 330 కోట్ల సబ్సిడీని ఆఫర్ చేశామని, గుజరాత్ మాత్రం రూ. 661కోట్ల సబ్సిడీ ఇస్తున్నదని, అందుకే కేన్స్ గుజరాత్‌లోని సనంద్‌కు తరలిపోయిందని మంత్రి ఒక ప్రకటనలో వివరణ ఇచ్చారు. కేన్స్ సెమీకండక్టర్ పరిశ్రమ రాష్ట్రాన్ని వీడిపోవడానికి ప్రభుత్వ వైఫల్యమే కారణమని మాజీమంత్రి కేటీఆర్ చేసిన ఆరోపణలపై శ్రీధర్‌బాబు స్పందిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు.కేన్స్ సెమీకండక్టర్ పరిశ్రమ రాష్ట్రం నుంచి వెళ్లిపోయిందనడం కంటే కేంద్రంతోపాటు గుజరాత్‌లోని బీజేపీ ప్రభుత్వం భారీ సబ్సిడీలు కుమ్మరించి లాకుపోయాయని చెప్పడం సబబుగా ఉంటుందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం రూ. 76,000 కోట్లతో 'ఇండియా సెమీకండక్టర్ మిషన్'(ఐఎస్ఎం)ను ఏర్పాటు చేసిందని, ఈ మిషన్ కింద గుజరాత్‌లోని సనంద్‌లో కేన్స్ సెమీకాన్ ఏర్పాటు చేస్తున్న పరిశ్రమకు 50 శాతం సబ్సిడీని కేంద్ర ప్రభుత్వం అందించినట్టు చెప్పారు. కేన్స్ ప్రతిపాదిత ప్రాజెక్టు వ్యయం రూ. 3,307 కోట్లు కాగా, ఇందులో సబ్సిడీ కింద కేంద్ర ప్రభుత్వం రూ. 1,653.45 కోట్లు ఇస్తున్నదని, అంతేకాకుండా ఇందులో మరో 40శాతం,అంటేమరోరూ. 661 కోట్లుగుజరాత్‌ప్రభుత్వం ప్రోత్సాహకాల కింద సబ్సిడీ అందిస్తున్నదని తెలిపారు. దీంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇస్తున్న సబ్సిడీ, ప్రాజెక్టు వ్యయంలో దాదాపు 70 శాతంగా, అంటే రూ. 2,314.9కోట్లుగాఉందన్నారు. ఒకవేళ కేన్స్ తెలంగాణాలో సెమీకండక్టర్ పరిశ్రమను ఏర్పాటు చేస్తే రాష్ట్ర ప్రభుత్వ పాలసీ ప్రకారం రూ.330 కోట్లు మాత్రమే రాయితీ ఇచ్చే వీలుందని, అంతేకాకుండా, మన రాష్ట్రంలో పరిశ్రమ పెడితే కేంద్ర ప్రభుత్వం ఇంత ఉదారత చూపించదని చెప్పారు. గుజరాత్‌లో పరిశ్రమ పెడితే కేంద్ర సబ్సిడీ విషయం ఆ రాష్ట్ర ప్రభుత్వమే చూసుకుంటుందనే ప్రచారం కూడా ఉందని, దీంతో సెమీకండక్టర్ పరిశ్రమలు సహజంగానే ఈ ప్రచారాన్ని విశ్వసిస్తున్నాయని వివరించారు. గుజరాత్‌లో నెలకొల్పే ఉద్యోగానికి రూ.3.2 కోట్ల సబ్సిడీలు లభిస్తున్నాయని సాక్షాత్తు కేంద్ర మంత్రి హెచ్‌డీ కుమారస్వామి పేరొన్న విషయాన్ని మంత్రి గుర్తుచేశారు. పరిశ్రమలు రాష్ట్రాన్ని వీడడం తమ వైఫల్యం కాదని, సబ్సిడీల విషయంలో గుజరాత్ రాష్ట్రానికి ఉన్న అనుకూలతలు మనకు లేనందున సెమీకండక్టర్ పరిశ్రమలు అక్కడి వెళ్లేందుకు మొగ్గుచూపుతున్నాయని శ్రీధర్ బాబు చెప్పుకొచ్చారు

## కొనుగోలుదారులకు బిగ్ రిలీఫ్.. తగ్గిన పసిడి ధరలు..!



బంగారం ధరలు కొనుగోలుదారులకు ఊరటనిచ్చాయి. విదేశీ మార్కెట్లలో బలమైన ట్రెండ్ మధ్య ధరలు తగ్గుముఖం పట్టాయి. 24 క్యారెట్ల గోల్డ్‌పై రూ.500 తగ్గి తులానికిరూ.1,00,420కి చేరుకుంది. బంగారం ధరలు కొనుగోలుదారులకుఊరటని చ్చాయి. విదేశీ మార్కెట్లలో బలమైన ట్రెండ్ మధ్య ధరలు తగ్గుముఖం పట్టాయి. 24 క్యారెట్ల గోల్డ్‌పై రూ.500 తగ్గి తులానికి రూ.1,00,420కి చేరుకుంది. 22 క్యారెట్స్ ధర రూ.450 తగ్గి రూ.1,00,050కి పతనమైంది. అలాగే, వెండి ధర సైతం దిగివచ్చింది. రూ.1000 తగ్గి కిలో ధర.. రూ.1,14,000కి చేరినట్లు ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ తెలిపింది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ మధ్య వైట్ హౌస్‌లో జరిగిన శాంతి చర్చలు ఉక్రెయిన్‌లో యుద్ధాన్ని ముగించే ఆశను రేకెత్తించాయని అబాన్స్ ఫైనాన్షియల్ సర్వీసెస్ సీఈవో చింతన్ మెహతా తెలిపారు. సమావేశంలో యూరోపియన్, నాటో నాయకులు పాల్గొన్నారు.భారత ప్రభుత్వం జీఎస్టీ నిబంధనల్లో మార్పుల కారణంగా డాలర్, రూపాయి బలహీనపడడం దేశీయ బంగారం ధరలపై ప్రభావం చూపుతోందని మిరే అసెట్ షేర్‌ఖాన్ కమోడిటీస్ అండ్ కరెన్సీల అధిపతి ప్రవీణ్ సింగ్ పేర్కొన్నారు. అంతర్జాతీయ మార్కెట్‌లో న్యూయార్క్‌లో స్పాట్ బంగారం 0.15 శాతం పెరిగి ఔన్స్‌కు 3,337.92 డాలర్లకు చేరుకుంది. అదే సమయంలో స్పాట్ వెండి 0.19 శాతం పెరిగి ఔన్స్‌కు 38.09 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. జాక్సన్ హోల్‌లో యూఎస్ ఫెడరల్ రిజర్వ్ చైర్మన్ జెరోమ్ పావెల్ ప్రసంగం, ఫెడ్ ఇటీవలి సమావేశం వివరాలపై పెట్టుబడిదారులు దృష్టి సారించడంతో బంగారం ధరలు ఔన్స్‌కు 3,380 కంటే తక్కువగా పడిపోయాయని ఫెడ్ చైర్మన్ ఆగ్మాంట్ పరిశోధనా అధిపతి రెనిషా చైనాని తెలిపారు. ఇక హైదరాబాద్‌లో బంగారం ధరల విషయానికి వస్తే.. 24 క్యారెట్ల బంగారం రూ.1,00,750 ఉండగా.. 22 క్యారెట్ల పసిడి రూ.92,350 వద్ద ట్రేడవుతున్నది. ఇక వెండి కిలోకు రూ.1.26లక్షలు పలుకుతున్నది

# ఫైలింగ్ తర్వాత 30 రోజుల్లో వెరిఫై చేయకపోతే మీ ఐటీ రిటర్న్ చెల్లదు..!




మీరు ఆదాయపు పన్ను రిటర్న్‌దాఖలు చేశారా..? అయితే అంతటితో మీ పని పూర్తి కాలేదు. ఆన్‌లైన్ లో రిటర్న్‌లు అప్‌లోడ్ చేసిన తర్వాత 30 రోజుల్లోగా వాటిని తప్పనిసరిగా వెరిఫై చేయాల్సి ఉంటుందని, లేదంటే ఆదాయపు పన్ను శాఖ మీరు దాఖలు చేసిన ఆ రిటర్న్‌ను చెల్లనివిగా పరిగణిస్తుందని ఎక్స్‌పర్ట్స్‌హెచ్చరిస్తున్నారు. మీరు ఆదాయపు పన్ను రిటర్న్ దాఖలు చేశారా..? అయితే అంతటితో మీ పని పూర్తి కాలేదు. ఆన్‌లైన్ లో రిటర్న్‌లు అప్‌లోడ్ చేసిన తర్వాత 30 రోజుల్లోగా వాటిని తప్పనిసరిగా వెరిఫై చేయాల్సి ఉంటుందని, లేదంటే ఆదాయపు పన్ను శాఖ మీరు దాఖలు చేసిన ఆ రిటర్న్‌ను చెల్లనివిగా పరిగణిస్తుందని ఎక్స్‌పర్ట్స్ హెచ్చరిస్తున్నారు.కేవలం ఈ-ఫైలింగ్ వెబ్‌సైట్‌లో వివరాలు సమర్పించినంత మాత్రాన ప్రక్రియ ముగిసినట్లు కాదని నిపుణులు చెబుతున్నారు. 2025-26 అసెస్‌మెంట్ ఇయర్‌కు సంబంధించి ఐటీఆర్ ఫైల్ చేసేందుకు పొడిగించిన గడువు సెప్టెంబర్ 15 తో ముగియనుంది. ఇప్పటికే చాలామంది పన్ను చెల్లింపుదారులు ఈ ప్రక్రియను పూర్తి చేశారు. అయితే ఫైలింగ్ తర్వాత అత్యంత కీలకమైన వెరిఫికేషన్ దశను నిర్లక్ష్యం చేయవద్దని నిపుణులు సూచిస్తున్నారు.గడువులోగా వెరిఫై చేయని రిటర్న్‌లను ఆదాయపన్ను శాఖ ప్రాసెస్ చేయదు. పన్ను చెల్లింపుదారులు తమ రిటర్న్‌లను రెండు పద్ధతుల్లో వెరిఫై చేయవచ్చు. అందులో మొదటిది సులభమైన ఈ-వెరిఫికేషన్ పద్ధతి. రెండోది ఆఫ్‌లైన్ పద్ధతి. ఆన్‌లైన్‌లో అయితే ఆధార్‌కు లింక్ అయిన మొబైల్ నంబర్‌కు వచ్చే ఓటీపీ ద్వారా క్షణాల్లోవెరిఫికేషన్‌పూర్తి చేయవచ్చు. ఇది చాలా సులభమైన, వేగవంతమైన పద్ధతి. ఇందుకు ఈ-ఫైలింగ్ పోర్టల్ లోకి లాగిన్ అయి, 'ఈ-వెరిఫై రిటర్న్' ఆప్షన్ ఎంచుకోవాలి. అక్కడ 'ఆధార్ ఓటీపీ'ని సెలెక్ట్ చేసుకుని, మొబైల్‌కు వచ్చిన ఓటీపీని ఎంటర్ చేస్తే సరిపోతుంది.నెట్ బ్యాంకింగ్, డీమ్యాట్ ఖాతా, ఏటీఎంల ద్వారా ఎలక్ట్రానిక్ వెరిఫికేషన్ కోడ్ (%జుఎజ%) జనరేట్ చేసి కూడా ఈ ప్రక్రియ పూర్తి చేయవచ్చు. డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికెట్ ఉన్నవారు దాని ద్వారా కూడా వెరిఫై చేసుకోవచ్చు. ఒకవేళ ఆఫ్‌లైన్ పద్ధతిని ఎంచుకుంటే, ఐటీఆర్-వి అకనాలెడ్జ్‌మెంట్ ఫారం డౌన్‌లోడ్ చేసుకుని, దానిపై సంతకం చేసి, ఫైల్ చేసిన 30 రోజుల్లోగా బెంగళూరులోని సెంట్రల్ ప్రాసెసింగ్ సెంటర్‌కు పోస్టులో పంపాలి. అయితే ఈ ప్రక్రియకు ఎక్కువ సమయం పడుతుంది.ఏదైనా కారణంవల్ల 30 రోజుల గడువులోగా మీరు ఐటీఆర్ వెరిఫికేషన్ పూర్తి చేయలేకపోతే, ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఈ-ఫైలింగ్ పోర్టల్‌లోనే 'కండోనేషన్ ఆఫ్ డిలే' అని అభ్యర్థన పెట్టుకోవచ్చు. ఆలస్యానికి గల కారణాలను వివరిస్తూ అభ్యర్థన సమర్పిస్తే ఆదాయపు పన్ను శాఖ దాన్ని ఆమోదించే అవకాశం ఉంటుంది. ఐటీ శాఖ ఆమోదం తెలిపితే మీ రిటర్న్ వెరిఫై అయినట్లుగా పరిగణిస్తారు.

## వాట్సాప్‌లో కుప్పలు తెప్పలుగా మెసేజ్‌లు వస్తున్నాయా..? మీ కోసమే స్పెషల్ ఫీచర్ తెస్తున్న మెటా కంపెనీ..!




వాట్సాప్ యూజర్లకు మెటా కంపెనీ గుడ్‌న్యూస్ చెప్పింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది యూజర్ల కోసం ఎప్పటికప్పుడు సరికొత్త ఫీచర్స్‌ను పరిచయం చేస్తుంటుంది. వాట్సాప్‌లో కుప్పలు తెప్పలు సందేశాలు వస్తుంటాయి. వాటన్నింటిని చదవడం ఇబ్బందికరంగా మారుతున్నది. వాట్సాప్ యూజర్లకు మెటా కంపెనీ గుడ్‌న్యూస్ చెప్పింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది యూజర్ల కోసం ఎప్పటికప్పుడు సరికొత్త ఫీచర్స్‌ను పరిచయం చేస్తుంటుంది. వాట్సాప్‌లో కుప్పలు తెప్పలు సందేశాలు పేరుతో కొత్త ఏఐ ఎనేబుల్డ్‌ఫీచర్‌నుజోడిం చబో తున్నది. దాంతో యూజర్లు చదవలేని మల్టిపుల్ మెస్సెజెస్ ముఖ్యాంశాలను తెలుసుకునే అవకాశం ఉంటుంది. అంటే ఒక్కో మెసేజ్‌ను చదవాల్సిన అవసరం లేకుండా అన్నింటిని కలిపి ముఖ్యాంశాలను అందిస్తుంది. ప్రస్తుతం ఈ ఫీచర్ వాట్సాప్ ఆండ్రాయిడ్ బీటా వెర్షన్ 2.25.21.12లో బీటా టెస్టర్లకు అందుబాటులో ఉందని వాట్సాప్ ట్రాకర్ వాబీఇన్ఫో తెలిపింది.

**క్విక్ రీక్యాప్ ఫీచర్ అంటే ?**

వాట్సాప్ చాలాకాలంగా వాట్సాప్‌కు దూరంగా ఉన్న.. మల్టిపుల్ చాట్స్‌లో వచ్చిన అన్‌రీడ్ మెస్సేజెస్‌ను చదవాల్సిన యూజర్లకు ఈ ఫీచర్ ప్రత్యేకంగా చాలా ఉపయోగకరంగా ఉండనున్నది. ఇది వాట్సాప్‌లో ఇప్పటికే ఉన్న 'మెస్సేజెస్ సమరీస్' ఫీచర్‌పై ఆధారపడి ఉంటుంది. ప్రస్తుతం యూఎస్‌లో చాట్ సారంశాన్ని చూపించే ఫీచర్ అందుబాటులో ఉంది. కానీ, క్విక్ రీక్యాప్ ఫీచర్ దాని కంటే చాలా అడ్వాన్స్‌డ్‌గా ఉంటుంది. వినియోగదారులు ఒకేసారి ఐదు చాట్‌లను ఎంచుకొని ఏఐ ద్వారా ప్రతి చాట్ సంక్షిప్త సమాచారాన్ని పొందే అవకాశం ఉంటుంది. వాటి మెస్సేజ్ థ్రెడ్‌ల ద్వారా మళ్లీ మళ్లీ స్క్రోల్ చేయకుండా ఉంటుంది.షేర్ చేసిన స్క్రీన్‌షాట్ ప్రకారం, యూజర్లు 'చాట్స్' ట్యాబ్‌లోకి వెళ్లి ఒక్కటి కాదు.. ఒకేసారి ఎన్నో చాట్స్‌ను సెలెక్ట్ చేయొచ్చు. ఎగువ కుడి వైపున పైభాగంలో ఉన్న త్రీ-డాట్ మెనూను టాప్ రైట్‌లో టాప్ చేస్తే.. అక్కడ' అనే ఆప్షన్ కనిపిస్తుంది. దాన్ని సెలెక్ట్ చేస్తే, మెటా రూపొందించిన బఅతీమమెసేజెస్‌ను విశ్లేషించి, ప్రతి చాట్‌కి చిన్న సమరీని చూపిస్తుంది. ఇలానే యూజర్లకు మెసేజ్ కంటెంట్ త్వరగా అర్థమయ్యేలా చేసి.. అవసరమైన సమాచారం త్వరగా అందించడమే ఈ ఫీచర్ ఉద్దేశ్యం.

**సెక్యూరిటీ..**

ఈ ఫీచర్ మెటా 'ప్రైవేట్ ప్రాసెసింగ్' టెక్నాలజీ ఆధారంగా పని చేస్తుంది. యూజర్ల ప్రైవసీ పూర్తిగా రక్షణ ఉంటుందని నివేదిక పేర్కొంది. ఎండ్-టు-ఎండ్ ఎన్‌క్రిప్షన్, సెక్యూర్ ఎంక్లేవ్, ఐసోలేటెడ్ కంప్యూటేషన్ వంటి టెక్నాలజీలతో మెసేజెస్ పూర్తిగా సురక్షితంగా ఉండేలా చూసుకుంటారు. అంటే మీ ఒరిజినల్ మెసేజ్ కానీ, %ూ×% రూపొందించిన సమరీ కానీ ఏ పరిస్థితుల్లోనూ మెటా, వాట్సాప్ వాటిని చూడలేవు. ఇది యూజర్ల గోప్యత కోసం తీసుకున్న ప్రధాన జాగ్రత్తల్లో ఒకటి. కొత్త ఫీచర్ పూర్తిగా ఆప్షనల్ మాత్రమే డిఫాల్ట్‌గా ఉండదు. సెట్టింగ్స్‌లోకి వెళ్లి యూజర్లు మాన్యువల్‌గానే ఎనేబుల్ చేసుకోవాల్సి ఉంటుంది. దాంతో పాటు 'అడ్వాన్స్‌డ్ చాట్ ప్రైవసీ' సెట్టింగ్ వర్తించే చాట్‌లను ఈ ఫీచర్ ఆటోమేటిక్‌గా మినహాయిస్తుంది. అంటే ప్రైవసీ ఎక్కువగా అవసరమైన చాట్స్‌పై ఈ ఫీచర్ పనిచేయదు. యూజర్ల కంట్రోల్, గోప్యత, సెక్యూరిటీ అన్నింటినీ దృష్టిలో పెట్టుకుని ఈ ఫీచర్ రూపొందించినట్లుగా తెలుస్తున్నది








# ఫన్నీగా 'బిగ్‌బాస్ 9' అగ్నిపరీక్ష ప్రోమో

ఇప్పటివరకు బిగ్‌బాస్ తెలుగు షో 8 సీజన్లు పూర్తి చేసుకుంది. వచ్చే నెల 7 నుంచి కొత్త సీజన్ ప్రారంభం కానుంది. అయితే గతంతో పోలిస్తే ఈసారి సామాన్యులకు ఎక్కువగా తీసుకునే ఉద్దేశంతో అగ్నిపరీక్ష పేరుతో పోటీ పెడుతున్నారు. రెండు వారాల పాటు సాగనున్న ఈ పోటీలో పలు గేమ్స్ పెట్టి చివరగా ముగ్గురు సామాన్యులని ఎంపిక చేయనున్నారు. ఈ క్రమంలోనే తొలి ఎపిసోడ్‌కి సంబంధించిన ప్రోమోని రిలీజ్ చేశారు. అగ్నిపరీక్ష షోకి శ్రీముఖి యాంకర్ కాగా.. గత సీజన్లలో పాల్గొన్న అభిజిత్, నవదీప్, బింధుమాధవి జడ్జిలుగా వ్యవహరిస్తారు. మొత్తం 45 మంది సామాన్యులకు పలు పోటలు పెట్టి చివరగా ముగ్గురుని ఎంపిక చేస్తారు. తొలి ఎపిసోడ్ ప్రోమో బట్టి చూస్తుంటే ఇది కూడా ఎంటర్‌టైనింగ్‌గానే ఉండబోతున్నట్లు తెలుస్తోంది. సాధారణంగా యాంకర్, జడ్జిలని చూసేసరికి చాలామంది కాస్త మొహమాటపడుతుంటారు. అగ్నిపరీక్షలో మాత్రం జడ్జిలతో మాట్లాడుతూ, యాంకర్ శ్రీముఖికి కౌంటర్స్ ఇస్తూ సామాన్యులు బాగానే ఫన్నీగా ఉన్నారు. ఈ ప్రోమోలో ఇద్దరమ్మాయిలు, ఓ అబ్బాయి వచ్చాడు. వాళ్లతో శ్రీముఖి-నవదీప్-బింధుమాధవి చేసిన సందడి ప్రోమోలో చూడొచ్చు. ఆగస్టు 22 నుంచి సెప్టెంబరు 5 వరకు ఈ అగ్నిపరీక్ష గేమ్ షో ఉండనుంది.





## ఎ కూలీ చిత్రాన్ని అందుకుంటుందా..?
## తారక్, హృతిక్ రోషన్ వార్ 2 బాక్సాఫీస్ వసూళ్లు ఇవే

టాలీవుడ్ యాక్టర్ జూనియర్ ఎన్టీఆర్ బాలీవుడ్ డెబ్యూ ఇచ్చిన చిత్రం వార్ 2 అయాన్ ముఖర్జీ డైరెక్ట్ చేసిన ఈ చిత్రంలో బాలీవుడ్ స్టార్ యాక్టర్ హృతిక్ రోషన్ మరో లీడ్ రోల్‌లో నటించాడు. బాలీవుడ్ భామ కియారా అద్వానీ ఫీమేల్ లీడ్ రోల్‌లో నటించిన ఈ మూవీ ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదలైంది. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద మిక్స్‌డ్ టాక్‌తో స్ట్రీనింగ్ అవుతోంది. కాగా మేకర్స్ వార్ 2 వరల్డ్ వైడ్ తాజా వసూళ్లను ప్రకటించారు. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద వసూళ్ల వర్షం కురిపిస్తోంది. వార్ వరల్డ్‌వైడ్‌గా రూ.300.50 కోట్లు గ్రాస్ రాబట్టింది. వీటిలో ఇండియా నుంచి రూ.240 కోట్లు వసూళ్లు చేయగా.. ఓవర్సీస్‌లో రూ.60.50 కోట్లు రాబట్టింది. అయితే వార్ 2తోపాటే విడుదలైన కూలీ సినిమా కలెక్షన్లతో పోలిస్తే ఈ ఫిగర్ తక్కువే. కూలీ వరల్డ్‌వైడ్‌గా రూ.404 కోట్లకుపైగా వసూళ్లతో టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తోంది. మరి కూలీ సినిమా వసూళ్లను వార్ 2 చేరుకుంటుందా..? అనేది చూడాలి. వార్ 2 %=ళీ రాజూఎ ఖఅఅజవతీంవ%లో ఏక్తా టైగర్, టైగర్ జిందా హై, వార్, పఠాన్, టైగర్ 3 సినిమాల తర్వాత వచ్చిన ఆరో సినిమా వార్ 2. మరి సెకండ్ వీక్‌లో వార్ 2 బాక్సాఫీస్ వసూళ్లు ఎలా ఉంటాయో తెలియాలంటే వెయిట్ చేయాల్సిందే.

# సితార పోస్ట్ వైరల్.. ఇంతకీ ఏమైంది?

ఇప్పుడంతా సోషల్ మీడియా జమానా. సామాన్యుల నుంచి సెలబ్రిటీల వరకు అన్ని రకాల ఫ్లాట్‌ఫామ్స్‌లో కనిపిస్తున్నారు. అయితే సోషల్ మీడియా వల్ల మంచి ఉన్నట్లే చెడు కూడా బోలెడంత ఉంది. ఫేక్ అకౌంట్ల బాధ గురించి కొత్తగా చెప్పనక్కర్లేదు. సెలబ్రిటీలు, వాళ్ల పిల్లలు వీటి బారిన పడుతుంటారు. ఇప్పుడు మహేశ్ బాబు కూతురు సితారకు కూడా అలాంటి అనుభవమే ఎదురైనట్లు ఉంది. దీంతో ఓ పోస్ట్ పెట్టింది. క్లారిటీ ఇచ్చింది. 'నా పేరు మీద పలు ఫేక్ అకౌంట్స్ ఉన్నట్లు దృష్టికి వచ్చింది. ఫ్రెండ్స్, ఫ్యామిలీ.. నాకు ఇన్‌స్టాగ్రామ్‌లో మాత్రమే అకౌంట్ ఉంది. ఇదే నా అఫీషియల్. ఏదైనా చెప్పాలనుకుంటే దీని ద్వారా చెబుతా. వేరే ఏ సోషల్ మీడియాలోనూ నాకు ఖాతా లేదు' అని సితార ఇన్ స్టాలో పోస్ట్ పెట్టింది. మరి సితారకు ఈ మధ్య కాలంలో ఫేక్ అకౌంట్స్ వల్ల ఏదైనా సమస్య ఎదురైందేమోనని అనిపిస్తుంది. లేదంటే సడన్‌గా ఇప్పుడెందుకు ఈ పోస్ట్ పెడుతుంది? సితార విషయానికొస్తే క్లాసికల్ డ్యాన్స్ లాంటివి నేర్చుకుంటుంది. ప్రస్తుతానికైతే టీనేజర్. నటి అవుతానని గతంలో ఓసారి చెప్పింది. మరి ఎప్పుడు ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇస్తుందో చూడాలి? మహేశ్ బాబు విషయానికొస్తే రాజమౌళితో సినిమా చేస్తున్నారు. పదిరోజుల క్రితం మహేశ్ పుట్టినరోజు సందర్భంగా ఏదైనా అప్డేట్ వస్తుందని అభిమానులు ఎదురుచూశారు కానీ నవంబరులోనే అలాంటివి ఉంటాయని రాజమౌళి క్లారిటీ ఇచ్చారు.



Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad "office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332